RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



01 జూలై 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:27

## హైదరాబాద్ ఎల్బిస్టేడియం ను పరిశీలించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఎల్బిస్టేడియం ను పరిశీలించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే దానం నాగేందర్,విహెచ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిణ్ రెడ్డి, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి..

జూలై 4 వ తేదీ ఎల్బి స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానుండడంతో సభ ఏర్పాట్లు పరిశీలించిన నేతలు..

సభ కు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు,స్టేజి , పార్కింగ్, వీఐపీ ఎంట్రన్స్ తదితర వాటిని పరిశీలించిన పీసీసీ , మంత్రులు..

పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జూలై 4 వ తేదీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు ఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభ లో పాల్గొంటారు..

గ్రామ శాఖ అధ్యక్షులు నుండి,మండల, జిల్లా అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారు

కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలన కు వ్యతిరేకంగా ఖర్గే గారు ఇక్కడకు వస్తున్నారు

నిన్నఅమిత్ షా ఇక్కడ మాట్లాడుతున్నారు

మీరు పాకిస్తాన్ తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మద్యలో ఆపేసారు

మన పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరు..

## బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం కి అంతా సిద్ధం

వార్తా 2 లో

## గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని ఒక రసాయన పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులకు కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశించారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.



యశోద హాస్పిటల్ లో మోకాలి కి శస్త్ర చికిత్స చేసుకున్న మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు ని ఇవాళ సాయంత్రం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరామర్శించారు




## ఉస్మానియా ఉద్యమ పతాక రామచంద్రరావుకు కాషాయ కిరీటం

వార్తా 2 లో

## బీజేపీ పార్టీ బీసీ ల వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంది..

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్న , బీసీ సీనియర్ నేతలు ఉన్న బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్న ఇవ్వలేదు

గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడు ని కూడా బీసీ లకు ఇవ్వలేదు

బీజేపీ ఫ్యూడల్ పార్టీ.. బీజేపీ లో బీసీ లకు ఎప్పుడూ న్యాయం జరగలేదు..

బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయనివకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారు..

ఆయన మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేశారు..

బీజేపీ లో బీసీ లకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుంది..

సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..

బీసీ ల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ

ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే... పీసీసీ అధ్యక్షుడిని బీసీ నీ చేసుకున్నాం


మేము ఒకవైపు కుల గణన చేసుకొని బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకు పోతుంటే..బీజేపీ మరోసారి బీసీ ల గొంతు కోసింది..

దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ గారు బీసీ ల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారు

తెలంగాణ లో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డి గారిని అధ్యక్షుడిని చేశారు..

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా



గోషామహల్, జూన్ 30 గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లుగా ఆయన వివరించారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఇవాళ(సోమవారం) ఉదయం సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి విధితమే.అలా చేస్తే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది : రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని రాజసింగ్? అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేయడం కలకలం రేపింది.

“నామినేషన్ వేసేందుకు వెళ్లాను. అప్లికేషన్? కూడా తీసుకున్నాను. జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా నన్ను బెదిరించారు. పార్టీలో(బీజేపీ) ఉంటారా సస్పెండ్ చేయాలా అని హెచ్చరించారు. 3 సభ్యులు నా దరఖాస్తుపై సంతకం చేశారు. ఇంకా 7 సభ్యుల సంతకం అవసరం. దీంతో నామినేషన్ వేయడం కుదరలేదు. అందుకు కిషన్‌రెడ్డికి రాజీనామా లెటర్? ఇచ్చి ఆమోదించాలని కోరాను. రాజాసింగ్ మా ఎమ్మెల్యే కాదు సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు చెప్పాలని కిషన్‌రెడ్డికి చెప్పాను అని అన్నారు

ప్రజాబలం

01 జూలై 2025 మంగళవారం

# వైద్యో నారాయనో హరిః

వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్దత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ కుమ్మరించే సుగుణాలు లాంటి అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వైద్యులు మన ముందు కనిపిస్తున్న దైవ స్వరూపాలు. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు. పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా: బిధన్ చంద్ర రాయ్ లేదా డా : బి. సి. రాయ్ జన్మదినం (01 జూలై 1882), వర్ధంతి (01 జూలై 1962) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా 01 జూలై రోజున "జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీసియన్‌గా వైద్య సేవలు అందించిన డా: బి సి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ల ప్రారంభం కావడం విశేషం. త్యాగ నిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2025 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా "తెర వెనుక : వైద్యుల చేసే వారికి నయం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు. రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక/శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాద్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు. పొడిగించబడిన పని గంటలు, భావోద్వేగ సమస్యలు, శారీరక అలసట, మానసిక ఒత్తిడి, పరిమిత వనరులు, చట్టబద్ధమైన సమస్యలు, విలువలతో కూడిన వృత్తి నిబద్ధతలు లాంటి సవాళ్ల నడుమ వైద్యవృత్తి ఒక చాలెంజిగ్ వృత్తిగా మారుతున్నది. రోజురోజుకు వృత్తిలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రాణాలను కాపాడాలనే ఏకైక లక్ష్యంతో తమ జీవితాలను ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అంకితం చేస్తున్న వైద్యులు సదా ప్రశంసనీయులు, అభినందనీయులు.

# బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం కి అంతా సిద్ధం






**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) జూన్ 30** ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఆలయ పరిసరాలలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, దానిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల నిర్వహించే వారని, చాలా మంది భక్తులకు కళ్యాణం చూసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం బయట భారీ షెడ్డును నిర్మించి భక్తులు అందరూ వీక్షించే విధంగా షెడ్డు క్రింద కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు. అనేకమంది దాతలు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కళ్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

ఆలయం వద్దకు రాలేకపోయిన భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణానికి ఒక్క ఇంకా ఒక్క రోజే ఉన్నా ఇంకా కళ్యాణం టికెట్ లు, వాలంటీర్ ల పాస్ లు, మీడియా ప్రతినిధులకు పాస్ లు ఇవ్వలేదని, వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. మీడియా పాయింట్ ను యధావిధిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గడిచిన10 సంవత్సరాల నుండి ఉన్న విధానాలనే కొనసాగించాలని, కొత్త పద్ధతులను తీసుకొచ్చి విమర్శలకు గురికావద్దని హెచ్చరించారు. ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, అందరి భాగస్వామ్యం తో జరిగేలా చూడాలని చెప్పారు. ప్రశాంత వాతావరణం లో కళ్యాణం జరిగే విధంగా షీ టీమ్ లు, మఫ్టీ పోలీసు లను నియమించాలని అన్నారు. భక్తులకు అందించేందుకు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకేట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 వ తేదీ బుధవారం నిర్వహించే రథోత్సవం కూడా ప్రశాంతంగా ఘనంగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఆంక్షలు విధించవద్దని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈవో మహేందర్ గౌడ్, అన్నపూర్ణ, సూపరింటెండెంట్ హైమావతి, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, కూతురు నర్సింహ, రాజేష్, బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

# ఉస్మానియా ఉద్యమ పతాక రామచంద్రరావుకు కాషాయ కిరీటం

**రాడికల్స్ ను ఎదురొడ్డి ఉస్మానియాలో ఏబీవీపి జెండాను ఎగరేసిన నేత**

**విద్యార్థి దశలోనే ఏబీవీపీ పక్షాన పోరాడి పలుమార్లు పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న నాయకుడు**

**ఎంతోమంది పేదల, బీజేపీ నేతల పక్షాన న్యాయ పోరాటం చేసిన న్యాయవాది**

**అందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం రామచంద్రరావు సొంతం**

**హైకమాండ్ నిర్ణయంపట్ల సీనియర్ల హర్షం..**

**పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి అగ్ర తాంబూలం లభిస్తుందనడానికి రాంచంద్రరావే నిదర్శనం**



ప్రపంచంలోనే అత్యంత గుర్తింపు పొందిన ఉస్మానియా వర్శిటీలో ఉద్యమాలు కొత్తకావు. తెలంగాణ ఉద్యమానికే కాదు... విద్యార్థి సంఘాల పోరాటాలకు పుట్టిల్లు ఉస్మానియా యూనివర్శిటీ. ఈ తరం వారికి విద్యార్థి సంఘాల పోరాటలంటే పెద్దగా తెలియకపోవచ్చు. కానీ రెండు దశాబ్దల క్రితం వరకు విద్యార్థి సంఘాల పోరాటాలు, విద్యార్థి సంఘం ఎన్నికలు ఎమ్మెల్యే ఎన్నికలకు మించి ఉత్కంఠగా సాగేవి. ముఖ్యంగా ఉస్మానియా వర్శిటీలో విద్యార్థి సంఘాల ప్రభావం అంతా ఇంతా కాదు. నాడు విద్యార్థి సంఘాల నాయకులుగా పనిచేసిన వారే ఆ తరువాత రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూ గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా అనేక పదవులు చేపట్టిన చరిత్ర ఉస్మానియాకు ఉంది. ఇదంతా ఎందుకంటే ఈరోజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది రామచంద్రరావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసింది. మరికాసేపట్లో ఆయన నామినేషన్ దాఖలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఎవరీ రామచంద్రరావు? బీజేపీ నాయకత్వం ఆయన పేరునే కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేసిందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు ప్రత్యర్థులు రామచంద్రరావును సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానల్స్ లో డమ్మీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్.రామచంద్రరావు విద్యార్థి, రాజకీయ నేపథ్యంపై వాస్తవాలు మీ ముందుంచుతున్నాం.

బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి నక్సలైట్లకు ఎదురొడ్డి....

ఎన్.రామచంద్రరావు అంటే న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్సీగా మాత్రమే ఈ తరానికి తెలుసు. కానీ విద్యార్థి రాజకీయాల్లోనే రామచంద్రరావు ఒక సంచలనం. అందులోనూ ఉస్మానియా యూనివర్శిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో రామచంద్రరావు ఏబీవీపీలో చేరి ఆ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1977 నుండి 80 వరకు రైల్వే డిగ్రీ కాలేజీలో బీఏ చదువుతూ 3 ఏళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు.

రామచంద్రరావు తండ్రి ప్రొఫెసర్. ఉస్మానియా వర్శిటీ పరిధిలోనే నివాసం ఉండేవారు. బ్రాహ్మణ కుటుంబం కావడంతో ఉద్యమాలకు స్వతహాగా దూరంగా ఉండేవారు. కానీ రామచంద్రరావు మాత్రం ఏబీవీపీలో ఉంటూ విద్యార్థుల పక్షాన ఉద్యమాలకు నాయకత్వం వహించడమే రాడికల్ స్టూడెంట్స్ తో నేరుగా తలపడ్డ సందర్భాలెన్నో ఉన్నాయి. 1975 నుండి 95 వరకు తెలంగాణ పూర్తిగా మావోయిస్టులకు అడ్డగా మారిన సమయం. రాడికల్స్ హవా నడుస్తున్న సమయంలోనే వారికి ఎదురొడ్డి పోరాడిన నాయకుడు రామచంద్రావు. ఉస్మానియా వర్శిటీ లైబ్రరీలో రామచంద్రరావు ఉన్న సమయంలో ఏకంగా నక్సలైట్లు అక్కడికి వచ్చి రామచంద్రరావుపై తీవ్రంగా దాడి చేయడమే కాకుండా కాళ్లు, చేతులు విరగ్గొట్టి వెళ్లారు. దాదాపు రెండు నెలలపాటు ఆసుపత్రిలో మంచానికే పరిమితమైన రామచంద్రరావు ఆ తరువాత రాడికల్స్ కు వ్యతిరేకంగా మరింత ఉధ్రుతంగా పోరాటాలు చేశారు. విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేసిన రామచంద్రరావుపై అటు రాడికల్స్ తోపాటు ఇటు పోలీసుల చేతిలోనూ పలుమార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు ఉద్యమాలు చేస్తూనే మరోవైపు ఎం.ఏ (1980%-%82), ఎల్.ఎల్.బీ (1982%-%85) పూర్తి చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా (1977%-%85), నగర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు.

న్యాయ కోవిదుడు రామచంద్రుడు

1986లో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించిన ఆయన, జిల్లా కోర్టులు, నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయ సేవలందించారు. 2012లో హైకోర్టు ఆయనను సీనియర్ అడ్వకేట్గా గుర్తించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో, హైకోర్టులు, ట్రిబ్యూనల్స్‌లలో క్రిమినల్, సివిల్, రాజ్యాంగ సంబంధిత కేసుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రజల పక్షాన అనేక కేసులు వాదించి గెలిచారు. ఇక బీజేపీ నేతలకు న్యాయ సహాయం విషయంలో రామచంద్రరావు ఎప్పుడూ ముందుండే వారు. ప్రజా సమస్యలపై, పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ఉద్యమాలు చేసి జైలు పాలైన బీజేపీ నేతల పక్షాన న్యాయపోరాటం చేసి జైలు నుండి బయటకు తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు.

రాజకీయ దురంధరుడు

ఇక ప్రత్యక్ష రాజకీయాల విషయానికొస్తే... 1986లో బీజేపీలో చేరి హైదరాబాద్ లోని రవీంద్రనగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా (1980%-%82), నగర ఉపాధ్యక్షుడిగా (1986%-%90) పనిచేశారు. బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్‌లో రామచంద్రరావు క్రియాశీల పాత్ర పోషించారు. లీగల్ సంయుక్త కన్వీనర్ (1999%-%2003), కన్వీనర్ (2003%-%06)గా బాధ్యతలు నిర్వర్తించారు. జాతీయ లీగల్ సెల్ సంయుక్త కన్వీనర్ (2006%-%10), బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా (2007%-%09), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (2009%-%12), ముఖ్య అధికార ప్రతినిధిగా (2012%-%15) పనిచేశారు. 2015లో హైదరాబాద్%-%రంగారెడ్డి%-%మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై 2021 వరకు ఫ్లోర్ లీడర్గా సేవలందించారు. బీజేపీ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా కూడా సేవలందించారు.

కలుపుగోలు మనిషి...పార్టీ విధేయుడు

ఎన్.రామచంద్రావుకు పార్టీలో, బయట కలుపుగోలు మనిషిగా పేరుంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో నవ్వుతూ సఖ్యతగా మాట్లాడే నాయకుడు. పాత, కొత్త తరం నాయకులందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం ఆయన సొంతం. రామచంద్రరావు ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులుంటాయని, టెన్షన్ మటుమాయమవుతుందని పార్టీ నేతలంతా సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. విధేయతకు కేరాఫ్ అడ్రస్ గా రామచంద్రరావు నిలుస్తారని, హైకమాండ్ ఒక పని అప్పగించిందంటే అది పూర్తి చేసేదాకా కష్టపడతారని ఆయన సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇన్ని సుగుణాలు, రాజకీయ నేపథ్యం ఉన్నందునే పార్టీ జాతీయ నాయకత్వం రామచంద్రావుకు రాష్ట్ర పగ్గాలు అప్పగించేందుకు సిద్ధమైందని, దీనిని ద్రుష్టిలో ఉంచుకునే పార్టీలోని సీనియర్ నేతలంతా ఆయనకు సంపూర్ణంగా మద్దతు పలికారని పార్టీ వర్గాలు పేర్కొనడం గమనార్హం.

# ప్రతిభ గల దర్శకులు ప్రకాశరావు

కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు ప్రఖ్యాత సినీ దర్శకులు తాతినేని ప్రకాశరావు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగంతో ప్రారంభించి, అందిన అవకాశాలను అంది పుచ్చుకుని, సహాయ దర్శకునిగా తన లక్ష్యానికి బాటలు వేసుకుని, గొప్ప దర్శకునిగా నిలిచి పోయారు. వివిధ భాషల్లో ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అధికంగా శత దినోత్సవాలు జరుపు కోవడం విశేషం. టి.ప్రకాశరావు లేదా తాతినేని ప్రకాశరావు (నవంబరు 24, 1924 – జూలై 1, 1992) సుప్రసిద్ధ తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకులుగా ఖ్యాతి గడించారు. కృష్ణా జిల్లా కపిలేశ్వర పురంలో జన్మించారు. సినిమా రంగంలో యల్.వి.ప్రసాద్ షావుకారు సినిమాకు, కె.వి.రెడ్డి గారి వద్ద పాతాళ భైరవి సినిమాకు అసిస్టెంటుగా పని చేశారు. తర్వాత పరివర్తన, పల్లెటూరు, జయం మనదేరా మొదలైన ఎన్నో తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. హిందీలో దాదాపు పెద్ద నటులందరి తోనూ 25 పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. సుమారు 60 పైగా దర్శకత్వం వహించిన వాటిలో కొన్ని చిత్రాలు శతదినోత్సవాలు జరుపు కున్నాయి. ఆయన తాష్కెంట్ చలన చిత్రోత్సవం లోను, ఉజ్ బెకిస్థాన్ లోను రెండు సార్లు డెలిగేషన్ లో పాల్గొన్నారు. కొత్త తరం దర్శకులుగా, తెలుగు చిత్రసీమకు చక్కని చిత్రాలు అందించగల ప్రతిభ గల దర్శకులుగా 50వ దశకంలో తాతినేని ప్రకాశరావు, సి.ఎస్.రావు, డి. యోగానంద్, కె.బి. తిలక్, ఆదుర్తి సుబ్బారావు లను పరిగణించేవారు. వారంతా యువరక్త ప్రభావ ఫలితంగా కుటుంబ కథా చిత్రాలు, ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించినవారే. అంతేకాదు వారి చిత్రాల్లో మనోల్లాస పాటలకూ ప్రాధాన్యత ఉండేది. తాతినేని ప్రకాశరావు పుట్టింది 1924లో నవంబరు 24. కృష్ణాజిల్లాలోని కపిలేశ్వరపురంలో. తండ్రి వీరరాఘవయ్య కాంగ్రెస్‌వాది. అయినా విప్లవ భావాలుండేవి. ప్రకాశరావుని దత్తత తీసుకున్న చిన్న తాత సుబ్బయ్య ఆయనలోని విప్లవ ఆలోచనల కారణం గానే ప్రకాశరావును తండ్రి వద్దకు పంపేసారు. తండ్రి నుంచి రాజకీయం, విప్లవ భావాలు వారసత్వంగా సంక్రమించడంతో పాటు, అదనంగా సినిమా ఆసక్తి ఏర్పడింది. టూరింగ్ టాకీస్‌లో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం కలిగించుకున్నారు. చిన్న తనంలోనే విద్యార్థిగా వుంటూనే రాజకీయాలు వేపు ఆసక్తి చూపారు. ఆయన ఉచితంగా సినిమా చూసే టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగం సంపాదించు కున్నారు. అదీ వదిలేయాల్సి వచ్చింది కొంత కాలానికి. ప్రజానాట్య మండలి వేపు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు వేపు ఆకర్షితులయ్యారు తాతినేని ప్రకాశరావు. ప్రజానాట్యమండలి ప్రదర్శించే కళా కార్యక్రమాలను నిర్వహించే పనిలో పడ్డారు. మీటింగు కని ప్రకాశరావు 1946లో మద్రాసు వెళ్లగా, అక్కడ దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో పరిచయం ఏర్పడగా అది పెంపొందించు కున్నారు. మళ్ళీ కృష్ణాజిల్లాక తిరిగి వచ్చేసినా, ఏడాది పూర్తి కాకుండానే తను నిర్వహించే రాజకీయ సాంస్కృతిక వ్యవహారాలకు స్వస్తి చెప్పి, మద్రాసు చేరుకుని ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో కె.ఎస్.ప్రకాశరావు హీరోగా రూపొందిన ద్రోహి చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అయ్యారు. ఎల్.వి.ప్రసాద్ వద్దనే మనదేశం, సంసారం, షావుకారు, పెళ్ళి చేసి చూడు చిత్రాలకు. కె.వి.రెడ్డి వద్ద పాతాళ భైరవి చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసారు. పీపుల్స్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన పల్లెటూరు చిత్రంలో దర్శకుడయ్యారు ప్రకాశరావు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు, గ్రామాల్లో ఉండే చెడుగుడు ఆట వంటివి అత్యంత సహజంగా చిత్రీకరించడమే కాకుండా సంక్రాంతి పండుగ గురించి ఒక పాట, దేశభక్తిని ప్రబోధించే పాట ఒకటి, తెలుగు తేజం వివరించే చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. పాటని చిత్రీకరించారు. ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, నాగభూషణం ఈ చిత్రాలకి ముఖ్య పాత్రధారులు. పల్లెటూరు అందాలు, ఆనందాలు వర్ణించిన ఈ చిత్రం 1952లో విడుదలై విజయం సాధించింది. 1953లో ఎన్టీఆర్ నటించిన పిచ్చి పుల్లయ్యని డైరక్ట్ చేసారు. తరువాత అన్నాచెల్లెలు నాటకం ఆధారంగా అక్కినేని, ఎన్టీఆర్, సావిత్రి ప్రధాన పాత్రలు పోషించగా పరివర్తన చిత్రం రూపొందించారు. ఈ చిత్రం తమిళంలో డబ్ అయి ఘన విజయం సాధించింది. 1954లో విడుదలైన ఆ చిత్రంలో నీతి నియమాలు, మానవతా విలువులు ఆదర్శాలు చక్కగా చిత్రీకరించారు. అక్కినేనితో నిరుపేదలు చిత్రాన్ని తీసి 1954లోనే విడుదల చేసారు. 1959లో విడుదలైన ఇల్లరికం సాధించిన విజయం అందరికీ తెలిసిందే. 1958లో 'అమర్‌దీప్' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించడం ద్వారా బాలీవుడ్ లోనూ ప్రవేశించారు. జయం మనదే, మా బాబు, మైనర్ బాబు, సంసారం, చిరంజీవి రాంబాబు, గాలి పటాలు, గంగా భవాని, పొగరు బోతు, ఆశా జ్యోతి, భారతంలో అర్జునుడు తదితర చిత్రాలకు తెలుగులో దర్శకత్వం వహించారు. తాతినేని ప్రకాశరావు కజిన్ అయిన తాతినేని రామారావు, ప్రకాశరావు వద్ద అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేసి ఆయన కూడా ఆయన బాటలో ప్రయాణం చేసి, తెలుగు చిత్రాలు, హిందీ చిత్రాలు డైరక్ట్ చేసారు. హిందీలో స్టార్ డైరక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కె.ప్రత్యగాత్మ కూడా తాతినేని ప్రకాశరావు శిష్యుడే. ప్రత్యగాత్మ హిందీ చిత్ర రంగాన్నీ ఏలారు కె.పి.ఆత్మగా. వి.మధుసూదన రావు, గుత్తా రామినీడు, కె. హేమాంబరధర రావు, తాతినేని ప్రకాశరావు వద్దనే దర్శకత్వ శాఖలో శిక్షణ పొంది హిట్ చిత్రాల దర్శకులుగా రాణించారు. తెలుగు హిందీ భాషలలో కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసిన టి.ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు కుమారుడు. ఆయన తాతినేని ప్రసాద్ కూడా కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసారు. వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించాలని సమాజంలోని సమస్యలను కూడా చర్చించాలని, కుటుంబ పరమైన సమస్యలు, సరదాలు చక్కగా చూపించాలని ప్రయత్నించి, సఫలం చెందేవారు. దర్శకుడుగా, అందుకే తాతినేని ప్రకాశరావు చిత్రాలలో కథబీ కథనం నాటకీయంతో ఆకట్టుకునేలా ఉండేది. తాతినేని ప్రకాశరావు 1992, జూలై 1న మృతి చెందారు.

# అలనాటి మేటి గాయకులు ఏ. ఎం.రాజా

ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అల నాటి కథానాయకులకు అందరికి తన మధురమైన గొంతును అందిం చారు. కేవలం పాటలతో సినిమాల విజయ వంతానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠస్వరం ప్రత్యేక మైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు. రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకుమార్యం, మార్దవం, మాధు ర్యం ఉండేది. ఆ ప్రత్యేకత వల్లనే సినిమా రంగంలో రాజా మెల్లమెల్ల గా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథరాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథరాజు – లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతు లను పొందారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతా భ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మిస్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు. తమిళంలో సుసర్ల దక్షిణా మూర్తి దర్శకత్వంలో సంసారం, సంసారం అనే పాట (తెలుగు లో దీనిని ఘంటసాల పాడారు) రాజా పాడిన మొట్టమొదటి సినిమా పాట. తెలుగు లో ఆయన పాడిన మొదటి పాటలు 'ఆకలి' 'ఆదర్శం', 'సంక్రాంతి' (1952) చిత్రాల లోనివి. కానీ గాయకుడిగా గుర్తింపు పొందింది పక్కింటి అమ్మాయి (1953) సినిమాలో పాడిన పాటలతో. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం పక్కింటి అమ్మాయి. చిత్రంలోని గీతాలు హాయి గొలిపే లలిత గాన మాధు ర్యానికి సంకేతాలుగా నిలిచాయి. అమర సందేశం గీతాలు కూడా రాజా శక్తిని నిరూపించాయి. శోభ, పెళ్ళి కానుక చిత్రాలకు, మరికొన్ని తమిళ చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. అన్ని భాషలలో పాడుతున్నా, తెలుగు తమిళ సినిమాలలోనే రాజా ఎక్కువగా పాడేవారు. ఆ సమయంలోనే ఎం. జీ. రామ చంద్రన్ నటించిన 'జెనోవా' చిత్ర నిర్మాణ సమయంలో పీ. జీ. కృష్ణవేణిని (జిక్కీగా మనకు చిరపరి చితం ఆమె గాత్రం) చూడడం తటస్థించింది. ఇద్దరూ కలిసి సినిమాలలో యుగళ గీతాలు పాడేవారు. అలా ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ అలా పెరిగి పాటలలోనే కాకుండా జీవితం లో కూడా భాగస్వాము లయ్యారు. రాజా సంగీత జీవితపు ఆరంభ దశలో అతనికి ఎక్కువ ఖ్యాతిని తెచ్చినవి మూడు చిత్రాలు – ప్రేమలేఖలు (1953), అమర సందేశం, విప్ర నారాయణ (1954). విప్ర నారాయణ లోని 'చూడుమదే చెలియా' లాంటి, పాటలు ఇప్పటికీ ఏమాత్రం వన్నె తగ్గనివే. సుశీలతో పాడిన మిస్సమ్మ (1955) చిత్రంలోని 'బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే' ఒక మరపు రాని పాట. సంగీత ప్రధానమైన 'అమర సందేశం'లో ముఖ్యంగా చెప్పుకోవలసినవి ఆయన పాడిన రెండు సోలోలు: మధురం మధురం మనోహరం, ఆనతి కావలెనా గానానికి సమయము రావలెనా ఏనాటికీ మరిచి పోలేనివే..బంగారు పాప (1954), భాగ్యరేఖ(1957) చిత్రాలలో రాజా పాడిన పాటలు కూడా తీపి గుర్తులే. నేనూ ఒక మనిషినా (మేలు కొలుపు, 1956), అందాల రాణీ వీరకంకణం, 1957), తానేమి తలంచేనో (దాంపత్యం, 1957), ప్రభూ తొలిసంజ (సిపాయి కూతురు, 1959). ఇలా 1953–57 మధ్య కాలంలో రాజా నక్షత్రంలా ఒక వెలుగు వెలిగారు. ముఖ్యంగా ఒక రెండు సంవత్సరాల పాటు (1953 – 55) ఘంటసాల కంటే రాజా గాత్రానికే నిర్మాతలు, సంగీత దర్శకులు ప్రాధాన్యత నిచ్చారు. మద్రాస్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజాను 1959లో అత్యుత్తమ సంగీత దర్శకునిగా గౌరవించింది. రాజా గాయకుడు దర్శకుడు మాత్రమే కాదు, ఒక నటుడు కూడా. పక్కింటి అమ్మాయి (1953) చిత్రంలో రాజా నటనను అందరూ మెచ్చు కొన్నారు. ఇందులో ఒక విచిత్రమేమంటే, ఇదే పాత్రను హిందీ చిత్రంలో (పడోసన్, 1968) గాయక దర్శకుడు కిశోర్ కుమార్ వేయగా, మళ్లీ తీసిన (1976) తెలుగు చిత్రంలో ఈనాటి గాయక దర్శకుడు బాలసుబ్రహ్మణ్యం పోషించారు. ఆయన కన్యాకుమారి జిల్లా లోని ఒక గుడిలో సంగీతకచ్చేరి చేసి తిరిగి వస్తుండగా తిరున ల్వేలి జిల్లాలోని వల్లియూరులో జరిగిన రైలు ప్రమాదంలో 1989, ఏప్రిల్ 9న మరణించారు.

# విత్తన జీవితం ... దేశానికి రైతు సేవ అంకితం

ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే ప్రపంచ వ్యవసాయ దినోత్సవం, మానవ జాతి జీవనాధారమైన వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను గుర్తుచేసే సందర్భం. ఈ రోజు అన్నదాతల కృషిని గౌరవించడం, వ్యవసాయ రంగానికి అంకితభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి అభినందన తెలిపే ఉదాత్త సందేశాన్ని ప్రసారం చేస్తుంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు... భవిష్యత్తు ఆహార భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సమతుల్యతకు మూలమైన వ్యవసాయాన్ని మనస్ఫూర్తిగా ఆలోచించే రోజు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 1న ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఒక భావోద్వేగ పూరిత సందేశాన్ని అందిస్తుంది. వ్యవసాయ రంగం కేవలం ఆహారం పండించే వృత్తిగా మాత్రమే కాకుండా మానవ జీవన రేఖగా, పర్యావరణ పరిరక్షకంగా, సమాజాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా అన్నదాతల కృషికి అభినందన తెలుపుతూ, భవిష్యత్ సవాళ్లను పరిష్కరించే దిశగా సామూహిక చింతన అవసరమవుతుంది. వ్యవసాయం కేవలం పంటలు పండించడం అనే అర్థానికి మాత్రమే పరిమితమయ్యే రంగం కాదు. ఇది ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, కోట్లాది మందికి ఉపాధి మార్గం, సమాజ సంస్కృతికి ప్రాణనాడి, పర్యావరణ సమతుల్యతకు నిర్ధారక శక్తి. గ్రామీణ జీవితానికి పునాది వేసే వ్యవసాయం మన సంస్కృతి, ఆచారాలతో సైతం జతపడి ఉంది. పండుగలు, పంటల కట్టుబాట్లు, వర్షాకాలపు వేడుకలు అన్నీ వ్యవసాయ దశల ఆధారంగా రూపుదిద్దుకున్నవే. వ్యవసాయ రంగం ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండు బిలియన్ మందికి పైగా ప్రజలు నేరుగా వ్యవసాయ సంబంధిత రంగాల్లో పని చేస్తున్నారు. భారతదేశం లోనే సుమారు 54 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2023– 24 గణాంకాల ప్రకారం భారత దేశంలో వ్యవసాయ రంగం జాతీయ స్థూల ఉత్పత్తిలో సుమారు 18.3 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా ముడి సరుకులు, ఆహారం, జాతికి జీవనాధారం లభించడమే కాకుండా, పలు పరిశ్రమలకు మౌలిక మద్దతు లభిస్తోంది. ఉదాహరణకు, పత్తి, చెరకు, నూనె గింజలు, ధాన్యాలు వంటి పంటల ద్వారా వస్త్ర, చక్కెర, నూనె పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాతావరణ మార్పులు కీలకంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పంటల దిగుబడిపై దుష్ప్రభావం పడుతోంది. ఐపీసీసీ నివేదికల ప్రకారం 2050 నాటికి వర్షాధారిత సాగు ప్రాంతాలలో 10– 25 శాతం దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశంలో తూర్పు రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతాల దాకా వాతావరణ అస్థిరతలు రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. నీటి కొరత, భూసార హీనత, వ్యవసాయ రుణ భారం, మార్కెటింగ్ లో అసమతుల్యత, మధ్యవర్తుల వలయంలో రైతు ఆదాయం తగ్గిపోవడం వంటి అంశాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇంకా, భారత దేశంలో రైతు ఆదాయం నామమాత్రంగా పెరుగుతోంది. 2017 నుండి 2023 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ. 8,000– 10,000 మధ్యగానే ఉందని 'ఎన్ఎస్–ఎస్ఓ' నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఆదాయంతో కుటుంబ ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు మిళితం చేస్తే వ్యవసాయాన్ని కొనసాగించటం చాలా కష్టమైనదిగా మారింది. ఫలితంగా యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం వలస బాట పడుతున్నారు. ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తు ఆహార అవసరాలను తీర్చాలంటే వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి ఆధునికతను చేర్చడం అత్యవసరమవుతోంది. స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ సాంకేతికత, భూసార పరీక్షా పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి ఆధునిక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చు. దీనివల్ల నూతన తరం యువత వ్యవసాయాన్ని ఆదాయ సాధక రంగంగా భావించే అవకాశముంది. అంతేకాదు, సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా సాగు కొనసాగించవచ్చు. జీవ వ్యవసాయం, సహజ వ్యవసాయం, మల్చింగ్, ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ వంటి పద్ధతులు భవిష్యత్‌లో వ్యవసాయ భద్రతను నిర్ధారించ గలవు. ప్రపంచ వ్యవసాయ దినోత్సవం వ్యవసాయ రంగానికి నూతన దిశలను సూచించే, రైతులకు మానసిక, సాంకేతిక, ఆర్థిక మద్దతును చాటే ఒక చైతన్య దినంగా నిలవాలి. ఈ రోజు రైతు సమస్యలపై చర్చించడమే కాకుండా, సమగ్ర వ్యవసాయ విధానాలు, గవర్నెన్స్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత, విద్యా రంగంలో వ్యవసాయాన్ని ప్రధానాంశంగా చేర్చడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. రైతు చెమటే మన దేశ అభివృద్ధికి మూలాధారం. ఆ చెమట విలువను గుర్తించడం, వ్యవసాయ రంగాన్ని ఆధునికతతో మేళవించడం మనందరి బాధ్యత. వ్యవసాయం మన వంటలపై మాత్రమే కాదు – మన దేశపు భద్రత, మనుగడ, సమాజ సంస్కృతి, పర్యావరణపై ప్రభావం చూపే రంగం. అలాంటి రంగానికి అంకితమైన ఈ దినోత్సవాన్ని కేవలం జ్ఞాపకార్థ దినంగా కాక, రైతు జీవితాన్ని వెలిగించే ఉద్యమ దినంగా మలచుకుందాం.

## విజయవంతంగా ముగిసిన జిహెచ్ఎంసి క్రీడా పోటీలు

## జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్‌లో మీడియా, కార్పొరేటర్లు, ఉద్యోగుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం

హైదరాబాద్, జూన్ 30: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+నవీజ%) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక స్పోర్ట్స్ మీట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ లో సోమవారం



సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీలలో మీడియా ప్రతినిధులు, కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడంతో పాటు వివిధ వర్గాల మధ్య సత్సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఈ క్రీడా సంబరాలు నిర్వహించారు.

ఈ పోటీల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టెన్నీ కాయిట్, క్యారమ్స్, లెమన్ అండ్ స్పూన్ రేస్, అథ్లెటిక్స్ వంటి పలు రకాల క్రీడాంశాలు ఏర్పాటు చేశారు. పురుషులు, మహిళల విభాగంలో పోటీలు జరిగాయి. పోటీలలో పాల్గొన్న వారందరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ఒకరికొకరు ప్రోత్సహించు కుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఉద్యోగులు, మీడియా, ప్రజా ప్రతినిధుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయన్నారు. క్రీడలు ఉత్సాహాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని కమిషనర్ ఆర్.వి కర్ణన్ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటుగా క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని అన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ లు బహుమతులు, షీల్డ్ లను అందజేశారు. పాల్గొన్న వారందరికీ జీహెచ్ఎంసీ తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంతో, నగరంలో క్రీడా వాతావరణాన్ని పెంపొందించడానికి జీహెచ్ఎంసీ కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది.

ఈ ముగింపు కార్యక్రమంలో ఏ సి స్పోర్ట్స్ సుభద్ర కార్పొరేటర్లు ,డైరెక్టర్ వాణి దేవి అసిస్టెంట్ డైరెక్టర్ లు కోచ్ లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి సన్యాసమేనా

తిరుపతి ,జూన్ 30 ( న్యూస్ పల్స్)వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్ గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం... కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియోజకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. నాడు చంద్రబాబుపై విరుచుకుపడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టుబట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది. లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో... అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

# మీరు మారి తీరాల్సిందే

విజయవాడ ,జూన్ 30 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై చాలా వరకూ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు జనాగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లు వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు నేడు ఎమ్మెల్యేలకు క్లాస్ పీకే అవకాశముందని తెలిసింది. జులై రెండో తేదీ నుంచి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కార్యక్రమంపై సూచనలు చేయనున్నారు. ప్రభుత్వం ఏడాది కాలం నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చంద్రబాబు చెప్పనున్నప్పటికీ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశముంది. అన్ని నియోజకవర్గాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేయించారు. దీంతో పాటు ప్రయివేటుసంస్థ నుంచి కూడా సర్వేలు చేయించారు. అన్నింటిలో ఎమ్మెల్యేలపై ఒకటే వ్యతిరేకత. మద్యం షాపుల్లో దందా. ఉచిత ఇసుకలో దోపిడీ. కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నేతలతో లాలూచీ వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను మరిచిపోయి వైసీపీ కార్యకర్తలకు కమిషన్లకోసం కక్కుర్తి పడి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. టీడీపీకి గత ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గాల్లో కొందరు సీనియర్ నేతలు గెలిచిన చోట్ల మినహా మిగిలిన చోట్ల దాదాపు పరిస్థితి ఇలాగే ఉందన్న సర్వే నివేదికలు చంద్రబాబును కలవరానికి గురిచేశాయం టున్నారు. మళ్లీ టిక్కెట్ కావాలంటే... ఎమ్మెల్యేలను ఇప్పుడు గాడిలో పెట్టకపోతే ఇక రానున్న కాలంలో మరింత రాటు దేలి పోయి పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని భావించిన చంద్రబాబు ఈ సమావేశంలో వారిపై సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మళ్లీ టిక్కెట్ కావాలంటే పనితీరు ఆధారంగానే ఎంపిక చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తారని అంటున్నారు. పనితీరు బాగాలేకపోయినా, ఆరోపణలతో పాటు ప్రజా వ్యతిరేక ఉన్నట్లు కనిపడితే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతానని కూడా చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. ఇది ఫస్ట్ వార్నింగ్ కింద తీసుకోవాలని, ఏదో అనుకుని ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జిని ఎంపిక చేస్తానని కూడా చంద్రబాబు సంకేతాలు ఇచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు.నిజంగా అదే జరిగితే గెలుపు గ్యారంటీ అట ఎమ్మెల్యేల వాదన ఇలా... అయితే ఎమ్మెల్యేలు మాత్రం కార్యకర్తలు వత్తిడి తెచ్చినందుకు తాము మద్యం, ఇసుక వంటి వాటిలో తలదూర్చాల్సి వస్తుందని అంటున్నారు. ఎక్కువ మంది వ్యక్తిగత సమస్యలతో తమ దగ్గరకు వస్తున్నారని, వాటిని పరిష్కరించడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నేతలు కూడా నియోజకవర్గాల్లో ఎవరి యాపారం వారే చేసుకుంటున్నందున తాము కొన్నింటిలో తప్పనిసరి పరిస్థితుల్లో తలదూర్చాల్సి వస్తుందని, మొన్నటి ఎన్నికల్లో గెలుపునకు తామే కారణమన్న అభిప్రాయంతో ఎక్కువ మంది ఉండటంతో వారి కోర్కెలను తీర్చలేకపోతున్నామని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యేల వాదనలో కొంత నిజమున్నప్పటికీ డ్యామేజీ అయ్యేది పార్టీ కాబట్టి వీటి నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

# తిరుమలలో ప్రధానమంత్రి ఈ-బస్ సేవా

తిరుమల జూన్ 30 తిరుమల శ్రీనివాసుడని రోజుకు వేల మంది దర్శించుకుంటారు. ఇలా వస్తున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇలా భారీగా భక్తులు తరలి వస్తున్న టైంలో వివిధ ప్రమాదాలు జరుగుతున్నాయి. తొక్కిసలాట, రోడ్డు ప్రమాదాలు, జంతువుల దాడి, అనారోగ్య కారణాలు ఇలా చాలా ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇకపై తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారికి బీమా సౌకర్యం కల్పించాలని టీటీడీ ప్రయత్నిస్తోంది. తిరుమలేశుడి దర్శనం కోసం రోజుకు 70వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వస్తుంటారు. వీరి సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం చాలా సౌకర్యాలు కల్పిస్తుంది. కొండపైకి చేరినప్పటి నుంచి మళ్లీ దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతోంది. ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ కొన్నింటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొని ఉంటుంది. అందుకే అలాంటి దుర్ఘటనలు జరిగి భక్తులు మరణిస్తే వారికి మూడు లక్షల వరకు పరిహారం ఇస్తున్నారు. దీనికి బదులు మరిన్ని సౌకర్యాలతో బీమా ఫెసిలిటీ కల్పిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తోంది టీటీడీ. అలిపిరిలో భక్తులు మొదలైనప్పటి నుంచి స్వామిని దర్శించుకొని మళ్లీ తిరిగి అలిపిరి చేరుకునే వరకు బీమా వెసులుబాటు కల్పించాలని చూస్తోంది టీటీడీ. టికెట్లు తీసుకున్నప్పుడే ఈ బీమా ఆయా భక్తుల పేరున వచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. సర్వదర్శనం టికెట్లు తీసుకున్న వారిని ఏం చేయాలనే ఆలోచన చేస్తోంది. దీనిపై బీమా సంస్థలతో మాట్లాడుతున్నట్టు సమాచారం. మోరవైపు తిరుమలను పూర్తిగా కాలుష్యరహితంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇకపై పూర్తిగా ఈవీలనే నడపాలని నిర్ణయించారు. తిరుమలలో దాదాపు 50కిపైగా ఎలక్ట్రిక్ బస్‌లు తిరుగుతున్నాయి. మరో 350 బస్‌లు అందుబాటులోకి తీసుకురావడానికి యత్నిస్తున్నారు. వీటిని విడతల వారీగా ప్రవేశపెట్టనున్నారు. ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం 750 ఈవీలను కేటాయించింది. వాటిలో 50 బస్‌లను ప్రభుత్వం టీటీడీకి ఇచ్చింది. ఇవి కాకుండా మరో 300 మంజూరు చేయాలని కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పుడున్న బస్‌లు, భవిష్యత్‌లో వచ్చే 300 బస్‌ల కోసం ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్నారు. అన్ని బస్‌లకు కలిపి ఒక చోట డిపో ఏర్పాటుకు రెడీ అవుతున్నారు. ఇంతలో మంగళం డిపోలో ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు.

# ధర్మాన దర్శన భాగ్యం ఎప్పుడో

శ్రీకాకుళం, జూన్ 30 వైసీపీ ఓటమి తర్వాత ధర్మాన పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోవడం చర్చనీయాంశమవుతోంది. ఏడాదిగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా ఆయన కనిపించడం లేదు. బయటి జనానికే కాదు చివరికి వైసీపీ ముఖ్య నాయకులకు కూడా ధర్మాన దర్శన భాగ్యం దక్కడం లేదట. అయితే కొత్త ప్రభుత్వానికి కాస్త టైం ఇవ్వాలి, ప్రతి అంశంలో విమర్శలు చేయకూడదని మొదట్లో ధర్మాన చెప్పడంతో క్యాడర్, లీడర్లు కూడా కరెక్టే కదా అనుకున్నారట. కానీ ఏడాది అయినా నో కామెంట్ అంటూ సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఆయన మదిలో ఏముందో అర్థం కాక క్యాడర్ అయోమయంలో ఉందట.ప్రతిపక్షంలోకి వచ్చాక ఇప్పటి వరకు వైసీపీ అధిష్టానం పిలుపునిచ్చిన ఏ ఒక్క కార్యక్రమంలోనూ పాల్గొనలేదు ధర్మాన. దీంతో క్యాడర్‌కు రాంగ్ సిగ్నల్స్ వెళ్తున్నాయట. ఎన్నో ఎత్తు పల్లాలు చూసిన నాయకుడు ఇప్పుడు ఇలా ఎందుకు ఉన్నారంటూ అటు పొలిటికల్ సర్కిల్స్‌లో కూడా చర్చ నడుస్తోందట. ఎన్నికలకు ముందే రాజకీయాలపై ఆసక్తి పోయిందని మాట్లాడటం, ప్రభుత్వం మారి ఏడాది గడిచినా ఎవరికీ అందుబాటులో లేకుండా, ఏం చేయాలనుకుంటున్నారో చెప్పకుండా ఉండటం క్యాడర్‌కు నచ్చడం లేదట.ఆయన మౌనం ఇంకెన్నాళ్లో, అసలు ఆయన పార్టీలో ఉంటారో లేదో తెలియటం లేదట. అయితే ధర్మాన ప్రసాదరావు అంటే వయసులో పెద్దవారు. ఏజ్ సహకరించకపోవచ్చు. కనీసం ఆయన కుమారుడు రామ్‌మనోహర్ అయినా బయటకు రాకపోవడంతో..వాళ్ళు జనసేనలోకి వెళ్తారన్న ప్రచారం ఊపందుకుందట. పైగా ఆ వార్తలను ఖండించకపోవడం చూస్తుంటే ఎక్కడో తేడా కొడుతున్నట్టు అనిపిస్తోందంటున్నాయి శ్రీకాకుళం వైసీపీ శ్రేణులు.ధర్మాన ప్రసాదరావు జనసేనలో చేరుతున్నారని ప్రచారం సాగుతోంది. అంతకముందు టీడీపీలోకి వెళ్తారని ప్రచారం సాగింది. దానికి కారణం ఆయన వైసీపీతో అంటీముట్టనట్టుగా ఉండటమేనని అంటున్నారు. శ్రీకాకుళం అసెంబ్లీ సీటు టీడీపీకి అనుకూలంగా ఉంటూ వస్తోంది. టీడీపీ పుట్టాక 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అందులో ఏడు సార్లు టీడీపీయే శ్రీకాకుళం సీటును గెలుచుకుంది.దాంతో పాటు అక్కడ కూటమి బలంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ బలహీనంగా కనిపిస్తోందని అంటున్నారు. అందుకే ఆయన కుమారుడు ఫ్యూచర్ కోసం ధర్మాన ఆలోచిస్తున్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ మారుతారన్న ప్రచారంపై కూడా ధర్మాన కలత చెందుతున్నారట. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం వైసీపీలోనే ఉంటానని సన్నిహితులతో చెబుతున్నారట. అయితే ప్రజెంట్ పాలిటిక్స్‌లో కొనసాగడం ఆయనకు ఇష్టం లేదని అంటున్నారు. నాలుగు దశాబ్దాలకు పైచిలుకు రాజకీయ జీవితం చూసిన ఆయన ఇక తాను రెస్ట్ తీసుకుందామని ఆలోచిస్తున్నారట. అయితే పార్టీ మారుతారన్న ప్రచారంపై పెద్దాయన నొచ్చుకున్నారని చెప్తున్నారు ఆయన అనుచరులు. సేమ్‌టైమ్ కుమారుడి పొలిటికల్ ఎంట్రీపైనే ఫోకస్ పెట్టారంటున్నారు. అయితే ధర్మాన తనయుడు వైసీపీలోనే ఉంటారా లేక తనకు నచ్చిన పార్టీని ఎంచుకుంటారా అన్నదే వేచి చూడాలి.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

విజయవాడ ,జూన్ 30 ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని ప్రారంభించాలని చూస్తున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు చాలా రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేసినా ఏపీ అత్యుత్తమం అవుతుందని చంద్రబాబు చెబుతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో ఈ ఉచిత బస్ పథకం అమలు అవుతోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధానం పాటిస్తున్నారు. అన్నింటిపై అధ్యయనం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలంతా ఆనందపడేలా ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక కష్టాలు ఇంకా వెంటాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయినా వాటిని అధిగమించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చాలా వరకు అమలు చేశామని ఇప్పుడు బస్ పథకాన్ని అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఎక్కడా ఎవరూ అసంతృప్తి లేకుండా పక్కా ప్రణాళికతో అమలు చేయబోతున్నట్టు తెలిపారు. ఉచిత బస్ హామీ అమలు అయితే రద్దీ పెరుగుతుందని అందుకు తగ్గట్టు బస్‌లు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం అయితే అద్దెకు తీసుకోవాలని సూచించారు.

ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలనకు సీఎం ఆదేశాలు?**

బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.

ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.అయితే రాష్ట్రంలో దాదాపు 90 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్‌లు ఎక్కుతారని చంద్రబాబు అంచనా వేశారు. ఇప్పటికే ఏటా దాదాపు 43కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు పథకం అమలు చేస్తే కచ్చితంగా ఇది 75 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ఆర్టీసీని సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇప్పుడు ఉన్న బస్‌లు అందుకు సరిపోవని అంచనాకు వచ్చారు. కొత్తగా దాదాపు 2500 బస్‌లు కొనుగోలు చేయాల్సి వస్తుందని దీనికి వెయ్యి కోట్లు ఖర్చు అవుతుందని తేల్చారు. ఈ విషయంలో వివిధ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు చంద్రబాబు.

వచ్చే వారం సమీక్ష నాటికి వీటిపై సమగ్రంగా దర్యాప్తు చేసి నివేదికతో రావాలని సూచించారు. ఇకపై ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే బస్‌లు అన్నీ ఈవీలై ఉంటాయన్నారు. ఇప్పుడు ఉన్న బస్‌లను కూడా ఈవీలుగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈవీల కొనుగోలు విషయంలో ఉన్న ప్రతిపాదనలు పరిశీలించాలన్నారు. బ్యాటరీతో కొనుగోలు చేస్తే ఎంత ఖర్చు అవుతుంది... బ్యాటరీ లేకుండా కొనుగోలు చేస్తే ఎంత ఖర్చు అవుతుందని అనేది కూడా స్టడీ చేయాలని చెప్పుకొచ్చారు.

# ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ ఎవరు.. మళ్లీ ఆమెకే పగ్గాలు

విజయవాడ జూన్ 30 ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు అంతా సిద్ధమైంది. అందులో భాగంగా జూలై 1న ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక కూడా జరగనుంది. ఈ సారి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి రేసులో పలువురు ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పీవీ మాధవ్, యువనేతగా పేరు తెచ్చుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ తరఫున పోరాటాల్లో గుర్తింపు తెచ్చుకున్న జయప్రకాశ్ నారాయణ్ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరికి మరోసారి అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన కూడా పార్టీ అధిష్టానంలో చర్చకు వచ్చిందట. ఆమె పదవీకాలంలో పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా పెరిగిందన్న వాదన ఉంది.అధ్యక్ష ఎన్నిక కేవలం ఒక నాయకుడి ఎంపికకే పరిమితం కాదు. దీని వెనుక పార్టీ వ్యూహాత్మకంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వేరువేరు సామాజిక వర్గాల ప్రాతినిధ్యం బలోపేతం చేసేందుకు బీజేపీ శ్రద్ధ చూపుతోంది. కాపు, వెలమ, బీసీ, రెడ్డి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన నేతల పరస్పర మద్దతు వంటి అంశాలపై కేంద్ర నాయకత్వం లోతుగా విశ్లేషిస్తోంది. రాష్ట్రంలో పార్టీ స్థిరత్వానికి, బలోపేతం దిశగా అధ్యక్ష ఎంపిక కీలకంగా మారింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆపై జరిగే 2029 అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీని నడిపించే నేతను ప్రెసిడెంట్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.దగ్గుబాటి పురంధేశ్వరినే తిరిగి కొనసాగిస్తారని అంటున్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ళ పాటు కూడా వారికి ఛాన్స్ వరుసగా ఇవ్వొచ్చు. అలా పురంధేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తిగా ఉందని అంటున్నారు. పురంధేశ్వరి 2023లో బాధ్యతలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ఏకంగా ఎనిమిది ఎమ్మెల్యేలు, మూడు ఎంపీ సీట్లు గెలిచింది. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారుపురంధేశ్వరి బలమైన సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకులు కావడంతో పాటు నాన్ కాంట్రవర్సీ లీడర్. ఇక కేంద్రమంత్రిగా పనిచేసిన పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. ఆ ఇమేజ్ కూడా ఆమెకు ఉంది. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే బెటర్ ఆప్షన్ ఎవరున్నారన్న చర్చ కూడా ఉంది.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో పొత్తుల వంటి వాటి విషయంలో టీడీపీతో కోఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షురాలిగా ఉండటమే బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్లీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక ఏపీలోని కూటమి పార్టీలు కూడా ఆమె అధ్యక్షురాలిగా ఉండటం పట్ల సంతృప్తిగానే ఉన్నాయంటున్నాయి. ఇలా అనేక రకాలైన ఈక్వేషన్స్‌తో ఆమెకే మళ్లీ ఛాన్స్ దక్కొచ్చన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ చిన్నమ్మకే అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తారా..కొత్త నేతకు అవకాశం ఇస్తారా అనేది చూడాలి.

## సున్నం చెరువు అక్రమణలను తొలగంచిన హైడ్రా

హైదరాబాద్ మాదాపూర్ సున్నం చెరువు వద్ద ఆక్రమణలను హైడ్రా అధికారులు హైడ్రా అధికారులు తొలగంచారు. గతంలో కుడా సున్నం చెరువు ఎఫ్టీఎల్ , ,బఫర్ జోన్ వేలిసిన అక్రమ నిర్మాణాలు కుల్చివేసారు.తరువాత సున్నం చేరువు సుందరికరణ పనులను చేపట్టారు. సున్నం చేరువు సమిపంలో వ్యాపారులు బోర్లు వేసి ట్యాంకర్ ల ద్వారా నిటిని తోడుతున్నారు.సోమవారం ఉదయం 5:30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య సున్నం చేరువు బఫర్ జోన్ లో వున్న వాటర్ బోర్లు గుడిసేలు తోలగించారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

అన్నమయ్య కురబలకోట మండలం చెన్నామర్రిమిట్ట వద్ద భారీ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని లారీ, టెంపో ట్రావెలర్ ను ఢీ కొంది. బాధితులు తిరుమల నుంచీ ఉదయం మూడు గంటలకు కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి కి బయలుదేరారు. బాగేపల్లి కి చెందిన మూడు కుటుంబాలు తిరుమల దర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టెంపుల్లో ప్రయాణిస్తున్న 14 మందిలో ఘటనా స్థలంలోనే చరణ్, మేఘర్ష్, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందారు. మిగతావారికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రంగంలోకి ఎన్ ఐఏ

విజయనగరం, జూన్ 30, ఏపీలో ఉగ్ర మూలాలు ఆ మధ్యన ప్రకంపనలు సృష్టించాయి. విజయనగరంలో ఉగ్ర కదలికలు రావడం కుదిపేసింది. సిరాజ్ వుర్ రెహమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో రెహమాన్ విజయనగరానికి చెందిన వ్యక్తిగా.. సమీర్ హైదరాబాద్ బోయగూడ కు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. వీరిద్దరూ ఉగ్రవాద కుట్రలో పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారించారు. సోషల్ మీడియా ద్వారా వీరిద్దరూ పరిచయం అయినట్టు గుర్తించారు. ఉగ్రవాద భావజాలంతో ప్రభావితమై.. దేశవ్యాప్తంగా బాంబు పేలుళ్లకు కుట్రపన్నారని తేల్చారు. ఈ క్రమంలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ కేసును సీరియస్ గా తీసుకుంది. జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ ఘటన చర్చకు దారితీసింది. ఈ ఏడాది మే 16న ఉగ్రవాద అనుమానిత చర్యలతో వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరిచారు. అటు తరువాత కోర్టు అనుమతితో వారిని వారం రోజులపాటు కస్టడీలోకి తీసుకొని ఔఎం, యాంటీ బాంబు స్క్వాడ్, ఇతర టెర్రరిస్ట్ నిరోధక విభాగాలు కలిపి వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టాయి. విచారణ అనంతరం కోర్టు మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. సిరాజ్ విజయనగరం జిల్లాకు చెందిన యువకుడు. అయితే సమీర్ తో కలిపి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు సమాచారం. వీరికి ఎప్పటికప్పుడు ఇమ్రాన్ అనే హ్యాండ్లర్ ఆదేశాలు ఇస్తుంటాడు. ప్రస్తుతం ఆయన సౌదీ అరేబియాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇమ్రాన్ పంపిన డబ్బుతోనే సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసేవాడు. విశాఖలోని రంపచోడవరం అడవిలో డమ్మీ బ్లాస్ట్ నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. సిరాజ్ ఇంట్లో నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం వంటి పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అరెస్ట్ అయిన విజయనగరం యువకుడు సిరాజ్ తండ్రి తో పాటు సోదరుడు పోలీస్ శాఖ లోనే పనిచేస్తున్నారు. సిరాజ్ బీటెక్ వరకు చదువుకున్నాడు. ప్రేరేపిత ఉగ్రవాదం వైపు అడుగులు వేశాడు. దేశవ్యాప్తంగా ఆరుగురు సభ్యులతో వీరి బృందం ఏర్పాటైనట్లు తెలుస్తోంది. ఎంతవరకు వీరిచ్చిన సమాచారం ఆధారంగా హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలో నేషనల్ ఇన్విస్టిగేషన్ అధికారులు పెద్ద ఎత్తున దాడులు జరిపారు. 20 మంది వరకు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వెనుక ఉన్న అంతర్జాతీయ ఉగ్ర సంబంధాలను అన్వేషిస్తుంది కేంద్ర దర్యాప్తు సంస్థ. ఇప్పటివరకు సేకరించిన ఆధారాలతో కేసులు మరింత లోతుగా దర్యాప్తు అవసరమని భావించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ.. అధికారికంగా కేసును ఔఎం కు బదిలీ చేసింది.

# ఆ 62 వేల వాహనాలకు నో పెట్రోల్

న్యూఢిల్లీ, జూన్ 30, పాత వాహనాలు ఉన్న యజమానులకు ఇదో బ్యాడ్ న్యూస్. ఇది వరకే ఈ బ్యాడ్ న్యూస్ ని కేంద్రం ప్రకటించినా, మధ్యలో మనసు మార్చుకుంటుందేమో అని అనుకున్నారంతా. కానీ అలాంటిదేమీ లేదు. జులై-1 నుంచి పాతవాహనాలున్న యజమానులకు కష్టాలు మొదలైనట్టే.

ఎందుకంటే వాటికి పెట్రోల్, డీజిల్ పోయొద్దని బంకుల యజమానులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జులై-1 నుంచి అవి కచ్చితంగా అమలు కావాల్సిందేనని తేల్చి చెప్పింది కేంద్రం. దీంతో హడావిడి మొదలైంది. పాత వాహనం అంటే ఏంటి..? కొత్త వాహనం అంటే సీల్డ్ బండి, మరి పాత వాహనం అంటే..? ఎన్నాళ్ల పాతవాహనం, ఎన్ని కిలోమీటర్లు తిరిగిన వాహనం. ఇక్కడ పాత వాహనానికి రెండు అర్థాలు చెప్పింది కేంద్రం.

డీజిల్ వాహనం అయితే కొని పదేళ్లు దాటి ఉండాలి, పెట్రోల్ వాహనం అయితే పదిహేనేళ్లు అయి ఉండాలి. అలాంటి వాహనాలను పాత వాహనం అంటారని నిర్వచనం ఇచ్చింది. అలాంటి వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపొద్దని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతానికి కార్ల విషయంలోనే ఈ నిబంధనలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఢిల్లీలో మాత్రమే.. పాత వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయొద్దనే నిబంధనలు ఢిల్లీలో మాత్రమే అమలులోకి వస్తాయి. జులై-1నుంచి ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఢిల్లీలో తీవ్రంగా ఉన్న వాయు కాలుష్యం సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ నిబంధనలు తెరపైకి తెస్తున్నారు. ఎలా గుర్తిస్తారు..? ఇలాంటి నిబంధన ఒకటి ఉంది అని తెలిస్తే పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే వాహనదారులు కూడా అలర్ట్ గా ఉంటారు. తమ వాహనం జస్ట్ ఏడేళ్ల క్రితం కొన్నది, లేకపోతే ఎనిమిదేళ్ల క్రితం కొన్నది అని చెబుతారు. అయితే ఆ వాహనం అసలు వయసు ఎంత అని నిర్థారించేందుకు కేంద్రం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. పాత వాహనాలను గుర్తించేందుకు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సిస్టమ్ ని పెట్రోల్ బంకుల్లో ఏర్పాటు చేశారు. ఢిల్లీలో ఉన్న 520 బంకుల్లో వీటిని ముందుగానే ఏర్పాటు చేసి, ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు.. ఈ కెమెరాలు 3.63 కోట్ల వాహనాలను స్క్రీనింగ్ చేశాయి. వాటిలో 4.90 లక్షల వాహనాలకు లైఫ్ టైమ్ పూర్తయినట్టు తేలింది.

ఈ కెమెరాలను వాహనాల డేటాబేస్‌తో అనుసంధానిస్తారు. దీంతో ఇవి పాత వాహనాలను గుర్తిస్తాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలను కూడా పసిగడతాయి. వెంటనే సిబ్బందిని అలర్ట్ చేస్తాయి. వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఆ వివరాలను మరోసారి క్రాస్ చెక్ చేసుకుని సిబ్బంది.. ఆయా వాహనాలకు పెట్రోల్, డీజిల్ పట్టాలో లేదో నిర్ణయించుకుంటారు.

ఢిల్లీలో ఇలాంటి పాతవాహనాలు దాదాపు 62 లక్షలు ఉన్నట్టు గుర్తించారు అధికారులు.

జులై-1 నుంచి ఢిల్లీలో ఈ నిబంధనలు అమలులోకి వస్తాయి. అక్టోబర్ 31 నుంచి గుర్గావ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధనగర్, సోనిపట్ ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలు చేస్తారు. 2026 ఏప్రిల్ 1 నుంచి నేషనల్ కేపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) పరిధిలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా దీన్ని అమలు చేస్తారు. ఈ నిర్ణయాన్ని కచ్చితంగా, కఠినంగా అమలు చేయడం కోసం, ఢిల్లీ రవాణా శాఖ 100 టీమ్‌లను రంగంలోకి దించింది

# దేశంలో డిజిటల్ హైవే,...

న్యూఢిల్లీ, జూన్ 30, దేశంలో జాతీయ రహదారులు రోజురోజుకూ అత్యాధునికంగా మారిపోతున్నాయి. దీంతో నేషనల్ హైవేలపై వాహనాలు రయ్యిమంటూ దూసుకెళ్తున్నాయి. సుదూర ప్రాంతాలకు రోడ్లు విస్తరించడమమే కాకుండా.. విశాలంగా నిర్మిస్తున్నారు. అదే సమయంలో.. భవిష్యత్‌లో నేషనల్ హైవేలు మరింత స్మార్ట్‌గా మారిపోనున్నాయి. తాజాగా ఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే అత్యాధునిక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సక్సెస్ అయితే.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నేషనల్ హైవేలపై అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇక ఈ ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ఇప్పుడు దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ హైవేగా మారిపోయింది.

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా-ఎన్‌హెచ్ఏఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను రూపొందించారు. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ఈ కొత్త సిస్టమ్‌ను అభివృద్ధి చేయగా.. దాని అమలు బాధ్యతలను ఎన్‌హెచ్ఏఐ పర్యవేక్షిస్తోంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు.. ఎన్‌హెచ్-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ ఏఐ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేగా గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు కోసం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశంఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఐఎ సాయంతో పనిచేసే అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఎటీఎంఎస్ రూపుదిద్దుకుంది. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ దీన్ని అభివృద్ధి చేసింది. దీన్ని అమలు చేసే బాధ్యత చూస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు జాతీయ రహదారి-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను జోడించారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. తద్వారా దేశంలోనే తొలిసారిగా ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్‌తో పనిచేసే డిజిటల్ హైవే..ఎలా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే కెమెరా కళ్లు పసిగడతాయి. ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించిన వేగం లాంటి.. 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలు పసిగట్టే ఈ వ్యవస్థకు ఔఎఐ ఈ-చలాన్ పోర్టల్‌తో అనుసంధానం చేశారు. ఉల్లంఘన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం వెళ్తుంది. -హైవేపై కిలోమీటర్‌కి 1చొప్పున 110 హై రిజల్యూషన్ ఖుజి కెమెరాల ఏర్పాటు చేశారు. స్మార్ట్ హైవేపై 24/7 నిఘా నేత్రం ఉంటుంది. 5 రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల వీడియోల చిత్రీకరణ.. వాహన వేగం, సైన్‌బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఉంటాయిఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక, జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడడం, రహదారిపై అడ్డంకులు ఏర్పడినప్పుడు, రహదారులపైకి జంతువులు ప్రవేశించినప్పుడు సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై అమలు చేసిన ఈ ఆటోమేటెడ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే జరిగితే మన జాతీయ రహదారులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి.

# స్థంభానికి ఢీకొట్టిన కారు..ఒకరు మృతి




హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన కారు ఉషా ఫ్యాన్ కంపెనీ ముందు గల స్తంభానికి ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ముస్తాక్(19) అనే యువకుడుగా గుర్తించారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# జూలై 2న కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

కుప్పం సీఎం చంద్రబాబు జూలై 2 న కుప్పంలో పర్యటిస్తారు. మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు కుప్పం చేరుకుంటారు. శాంతిపురం మండలంలోని తిమ్మరాజుపల్లిలో బుధవారం ఉదయం 8:00 గంటల నుండి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ లో పాల్గొంటారు.

10:55 గంటలకు తుమిసి వద్దనున్న ఏపీ మోడల్ స్కూల్ వద్ద పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 గం.కు కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో టాటా డిఐఎన్సి సెంటర్ ను ప్రారంభిస్తారు. 4:20 గం.కు శాంతిపురం మండలంలోని తుమ్మిసి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకొని, తిరుగుప్రయాణం అవుతారు.

# వారం రోజుల్లో వారాహి అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలి

తిరుపతి తిరుచానూరు వద్ద గుర్తు తెలియని దుండగులు కొద్దిరోజులు క్రితం ధ్వసీసం చేసిన ఆది వారాహి అమ్మవారి ఆలయాన్ని బీసీవై అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సోమవారం ఉదయం పరిశీలించారు. తరువాత అయన మాట్లాడుతూ ఇసుక దోపిడీకి అమ్మవారి ఆలయం అడ్డుగా ఉందని ధ్వసీసం చేశారు. ఈ దుశ్చర్య పై చర్యలు తీసుకోకపోవడంతో మరో రెండు రోజుల తర్వాత నాగలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేశారు. హిందు ఆలయాలు, హిందు ధర్మం, హినీదువు పండుగల పై దాడులు జరుగుతున్నాయి. వారాహి దేవాలయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చి,ప్రభుత్వమే ఆలయం నిర్మాణానికి పూనుకోవాలి. ఈ వివాదానికి కారణము అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి వారం రోజుల్లో గడువు ఇస్తున్నాం. స్పందించకుంటే ఉద్యమిస్తామని అన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం.. బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడింది.ఇది రాబోయే రెండు రోజుల్లో ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్ వైపు ప్రయాణించే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది.దక్షిణ రాజస్థాన్, ఉత్తర గుజరాత్ మీదుగా ఉన్న ఉపరితల ఆవ ర్తనం నుంచి బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం వరకు ద్రోణి కొనసాగుతోం దని వివరించింది.వీటి ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొంది.అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం ఆదివారం బలహీనపడింది.ఉత్తర అండమాన్ సముద్రంలో తాజాగా మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు ఐ ఎం డి తెలిపింది..

# తొమ్మిది కార్లు ఢీ..ప్రయాణికులకు స్వల్ప గాయాలు

రంగారెడ్డి శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం జరిగింది.అర్ధరాత్రి చెన్నమ్మ హోటల్ సమీపంలో ఒకదానికి ఒకటి కారు ఢీ కొట్టాయి. వరుసగా 9 కార్ల ఢీ కొనడంతో వాహనాలు . పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. కార్లలో ప్రమాణిస్తున్న ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ముందుగా ఒక కారు డ్రైవర్ మితిమీరిన వేగం తో దూసుకొని వచ్చి సడన్ గా బ్రేక్ కొట్టాడు. దాంతో కారు కంట్రోల్ తప్పి వరుసగా తొమ్మిది కారులు ఢీ కొన్నారు. ఘటనతొఓ రెండు కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. ఓఆర్ఆర్ సిబ్బంది తో పాటు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం

## ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి



భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,56,554 క్యూసెక్కులు ఉంది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 872.50 అడుగుల వద్ద నీటిమట్టం కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 152.4941 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# నెల్లూరు జిల్లాలో జంట హత్యలు

నెల్లూరు జిల్లా దుత్తలూరు ఏసీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి జంట హత్యలు కలకలం రేపింది. మద్యం మత్తులో భార్య వెంకాయమ్మపై కత్తితో భర్త వెంగయ్య విచక్షణా రహితంగా దాడి చేశారు. దాడిని అడ్డుకునేందుకు యత్నించిన అత్త జయమ్మ (60), మామ కల్లయ్య (65) లను కత్తితో నరకడంతో అక్కడికక్కడే మృతి చెందారు. భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# తెలంగాణ బోనాల కవితల పోటీలు

జగిత్యాల, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయమైన బోనాల ఉత్సావాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

బోనాల విశిష్టతను తెలుపుతూ 25,30 పంక్తుల కవితను క్రింది వాట్సప్ నెంబర్ కు జులై 5వ తేదీ లోగా పంపవలసిందిగా తెలియజేసారు.అయిత అనిత 8985348424,లక్కరాజు శ్రీలక్ష్మి 9789728413

# భారీ వరదలు.. 20 మంది మృతి

న్యూఢిల్లీ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఒక్క హిమాచల్ ప్రదేశ్లోనే ఆకస్మిక వరదల ధాటికి పలు ఘటనల్లో ఇప్పటివరకు 20 మంది మరణించినట్లు మంత్రి జగత్ సింగ్ తెలిపారు. రూ.వందల కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉత్తరాఖండ్లోని ఉత్తరకాశి జిల్లాలో యమునోత్రి జాతీయ రహదారిలోని సిలాయ్ బైండ్లో ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. అటు ఇరు రాష్ట్రాల్లోనూ రెడ్, ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది.

# తమిళనాట కమలం ప్లాన్ పనిచేసేనా

తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు.భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కళగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ.ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు.గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు.తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు.భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది.తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి..భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం.ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు.ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి . ప్రముఖ విశ్లేషకుడు, 'తుగ్లక్' తమిళ పత్రిక సంపాదకుడు ఎస్. గురుమూర్తి ఒక టివి ఇంటర్వ్యూలో చెప్పినట్టు పవన్ తమిళనాడులో అత్యధికంగా ఉన్న తెలుగు జనాభాను బిజెపి వైపు ఆకర్షించడానికి తన సందేశాన్ని బలంగా వినిపించగలడేమో చూడాలి.మధురై పర్యటనలో ఆయన తన మతపరమైన విశ్వాసాలపై, తమిళనాడుతో ఉన్న అనుబంధంపై ప్రసంగించారు. తన చిన్నతనంలో శబరిమల వెళ్లిన విషయాన్ని, నుదిటిపై విభూతి రాసుకుని స్కూలుకు వెళ్లిన విషయాలను చెప్పారు. తమిళనాడు సంస్కృతిపై తనకున్న గౌరవాన్ని వ్యక్తం చేశారు. మధురై ఆలయాన్ని 14వ శతాబ్దంలో మాలిక్ కఫూర్ ఎలా ధ్వంసం చేశాడో, తరువాత విజయనగర సామ్రాజ్యంలో ఒక రాజు ఆ ఆలయాన్ని తిరిగి ఎలా ప్రారంభించాడో చెప్పారు. ఆయన ప్రసంగం ద్వారా హిందూ అస్తిత్వాన్ని, సంస్కృతిని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. పవన్ కళ్యాణ్ చేసిన ఈ ప్రసంగం బిజెపికి అనుకూలంగా ఓటర్లను ఆకర్షించడానికి జరిగిన ప్రయత్నంగా చెప్పవచ్చు. ఆయనతో ఇతర బిజెపి నాయకులు వేదికపై ఉన్నారు. తమిళనాడు ద్రవిడ రాజకీయాల చుట్టూ తిరుగుతుందన్న విషయం పరిగణనలోకి తీసుకుంటే, బిజెపి లేదా ఆ పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న కొత్త వ్యూహాన్ని తమిళ ఓటర్లు ఎలా స్వీకరిస్తారో చెప్పడం కష్టం.అయితే, ఆయన ప్రసంగానికి ప్రతికూలంగా వచ్చిన విమర్శలు కూడా తక్కువేమీ కాదు. 'బాహుబలి' చిత్రంలో కట్టప్ప పాత్రతో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సీనియర్ నటుడు సత్యరాజ్, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడవద్దని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్‌ను, బిజెపిని ఉద్దేశించినవే. సత్యరాజ్ డిఎంకె శిబిరానికి చెందినవాడు. ఆయన కుమార్తె ఇటీవలే డిఎంకెలో చేరారు. ఇదిలా ఉంటే ప్రముఖ నటుడు, యాక్టివిస్ట్ ప్రకాశ్ రాజ్ ఒక ఇంటర్వ్యూలో పవన్‌ను బిజెపి వాడుకుని వదిలేస్తుందన్న అర్థం వచ్చేట్టు మాట్లాడారు. 'ముంబయి లోకల్ రైల్లో ప్రయాణికుడు ఎక్కాల్సిన పని లేదు. రద్దీలో జనం తోసేస్తే రైల్లో పడతాడు, తరువాత వాళ్ళే బయటికి కూడా తోసేస్తారు' అంటూ, పవన్ విషయంలో బిజెపి చేసేది అదేనన్నారు.

ఇందులో ఎవరు ఎవరిని వాడుకుంటున్నారో చూడాలి. ఇంతకుముందే చెప్పుకున్నట్టు బిజెపి పవన్ కళ్యాణ్‌తో చేసిన ఈ ప్రయోగం ఫలితం ఎలా ఉంటుందో చెప్పలేం కానీ, ఇది దక్షిణాది రాష్ట్రాల్లో పెద్దయెత్తున చర్చకు మాత్రం తెరలేపింది.బిజెపికి ఇటు తెలంగాణలోనూ అధికారంమీద ఆశలు పెరుగుతున్నాయి. జులై ఒకటిన రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించే ఏర్పాట్లలో ఉన్నది. ఏడాది క్రితమే కాంగ్రెస్‌తో సమానంగా ఎనిమిది లోకసభ స్థానాలు గెలుచుకుని, అందులో ఇద్దరిని కేంద్ర మంత్రులుగా నియమించుకుని అధికారంకోసం విశ్వప్రయత్నాలు చెయ్యడానికి సిద్ధం అవుతున్నది.

అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీలను ఎదుర్కొని అధికారం సాధించడం అంత సులభమయిన విషయం కాదు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా కూటమి కట్టే అవకాశం తెలంగాణలో తక్కువ. కాంగ్రెస్ ఎలాగూ కలిసిరాదు. బిఆర్ ఎస్‌తో పొత్తు ఉంటుందన్న ప్రచారం ఎంతవరకు నిజమో ఇప్పుడే తెలియదు. ఏదిఏమైనా కర్నాటకలో పూర్వ వైభవం తిరిగి సాధించి, మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వెయ్యాలన్న బృహత్ ప్రణాళికలు బిజెపికి ఉన్నట్టే అర్థం అవుతున్నది.

## మానవ అక్రమ రవాణా కలకలం

అదిలాబాద్, జూన్ 30 ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా కలకలం రేపోతోంది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న ఆదివాసీ బాలికను అమ్మకానికి పెట్టారు. మహారాష్ట్రకు చెందిన దంపతులు మభ్య పెట్టి తీసుకెళ్లి రాజస్థాన్‌లో పది వేల రూపాయలకు విక్రయించిన ఘటన వెలుగు చూసింది. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి.సాయినాథ్, భీంపూర్ ఎస్సై బి. పీర్సింగ్‌తో ఈ అక్రమ రవాణా వివరాలు వెల్లడించారు. జూన్ 2న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న టైంలో మాయమాటలు చెప్పి మోసం చేశారు. మహారాష్ట్రలో పండగకి వెళ్దామని చెప్పి తీసుకెళ్లారు.

మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఘాటాంజి తాలూకాలోని కిని గ్రామానికి చెందిన ఆత్రం నిర్మల, ఆమె భర్త బాపుణ్య ఈ నేరానికి పాల్పడ్డారు. మాయ మాటలతో బాలికను ఆదిలాబాద్ తీసుకొచ్చి బస్సులో నాగ్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆమెను రైల్లో రాజస్థాన్‌లోని కోటాకు తరలించారు. అక్కడి నుంచి మరో ఊరికి తీసుకెళ్లారు. అక్కడ కరణ్ అలియాస్ భగవత్‌కు అప్పగించారు. అతని వద్ద నుంచి ఆ దంపతులు రూ.పది వేలు తీసుకున్నారు. ఆ వ్యక్తి బాలికను అక్రమంగా నిర్బంధించి అత్యాచారం చేశాడు. దీని గురించి తెలియని బాలిక కుటుంబ సభ్యులు అన్ని చోట్ల గాలించారు. ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో ఈ నెల 22న భీంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన విషయం తెలిసి నిర్మల దంపతులు బాలికను కరణ్ దగ్గరి నుంచి ఈ నెల 25న తీసుకున్నారు. వెంటనే సొంతూరిలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. బాలికను ప్రశ్నించిన పోలీసుల జరిగినదంతా తెలుసుకున్నారు. బాలిక వాంగ్మూలం మేరకు పోలీసులు దర్యాప్తు జరిపి రైలులో పారిపోతున్న దంపతులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక ఫోన్, రూ.రెండు వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. బాలికను రాజస్థాన్‌లో కొనుగోలు చేసిన వ్యక్తి కోసం ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తోందని డీఎస్పీ తెలిపారు. దంపతులపై మానవ అక్రమ రవాణా, కొనుగోలు చేసిన వ్యక్తిపై అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేశామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా దందా అలజడి రేకెత్తిస్తోంది. అమాయక నిరుపేద కుటుంబాల ఆర్థికస్థితి, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పలువురు దళారులు.. బాలికలను, యువతులను ఉత్తరాది రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఈ అక్రమ రవాణా కొనసాగుతోంది. బాలికలను తీసుకెళ్లి అక్కడ ఉన్నత కుటుంబాలకు అప్పగిస్తే వారు బాగా చదివిస్తారని, ఘనంగా పెళ్లి చేస్తారని, లేదా ఉద్యోగం ఇప్పిస్తారని ఆశ చూపి వల వేస్తున్నారు. వారం రోజుల క్రితం కుమ్రం భీం అసిఫాబాద్ జిల్లాలోని వాడిగొండి నుంచి ఓ అదివాసీ యువతిని ఇలాగే తీసుకెళ్లి మధ్యప్రదేశ్‌లో రూ.1.30 లక్షలకు విక్రయించారు. కొనుక్కున్న వ్యక్తి.. ఆమె ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్‌ను మార్చి అప్డేట్ చేయగా.. అది ఇంటికి పోస్టులో రావడంతో విషయం వెలుగు చూసింది. ఈ దందాలో హరిదాసు అనే పోలీస్ కానిస్టేబుల్ పాత్ర ఉందని తేలడంతో అతడిని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ బాలికను తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదే ప్రాంతానికి చెందిన మరో యువతిని సైతం మధ్యప్రదేశ్‌లో రూ.1.10 లక్షలకు విక్రయించినట్లు తేలింది. ఇందులో మొత్తం పది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే తాజాగా ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ ఘటన బయటపడింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా జరుగుతున్న విషయంలో పోలీసులు నిఘా పెట్టారు. నిరుపేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని.. ఇతర రాష్ట్రాల్లోని ఉన్నత కుటుంబాల కోసం అమ్మాయిలను తరలిస్తున్న ముఠాను పట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో నుంచి మండల జిల్లా స్థాయి వరకు అన్ని కోణాల్లోనూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈ రాకెట్‌ను ఛేదించేలా పోలీసు శాఖ చర్యలు చేపడుతుందన్నారు.

## ఏకగ్రీవం కోసం కసరత్తు...

హైదరాబాద్, జూన్ 30 తెలంగాణలో బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఉత్కంఠ రేపుతున్న పోటీ, ఢిల్లీ నేతల సమన్వయం, సామాజిక సమీకరణాలతో కూడిన ఎన్నిక ప్రక్రియ హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ ప్రాధాన్యంతో అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ కీలకంగా మారింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు ఒకేసారి నోటిఫికేషన్ జారీ అయింది. నామినేషన్ ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే, మంగళవారం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల పరిశీలకురాలిగా కర్ణాటకకు చెందిన శోభ కరంద్లాజే నియమితులయ్యారు. ఈ ప్రక్రియలో ఢిల్లీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తూ, ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ, ఏకగ్రీవ ఎన్నికే లక్ష్యమని వ్యాఖ్యానించారుతెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పలువురు సీనియర్ నేతలు పోటీలో ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్లు ముందున్నాయి. అయితే, ఢిల్లీ సమాచారం ప్రకారం, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్‌లో ఒకరికి అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ఇద్దరూ తమ సొంత సామాజిక సమీకరణాలు, రాజకీయ అనుభవంతో పార్టీలో బలమైన స్థానం కలిగి ఉన్నారు.ధర్మపురి అర్వింద్: నిజామాబాద్ ఎంపీగా బలమైన స్థానిక పట్టు, యువ నాయకత్వం, దూకుడైన రాజకీయ శైలి ఆయన సానుకూల అంశాలు.

ఈటల రాజేందర్: మల్కాజ్‌గిరి ఎంపీగా, గతంలో టీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న అనుభవం, సమన్వయ నైపుణ్యం ఆయన బలం.బీజేపీ అధ్యక్ష ఎన్నికలో సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, కమ్మ వంటి సామాజిక వర్గాల సమతుల్యతను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ నేతలు భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోటీ పడేందుకు అనుకూలమైన నాయకత్వం అవసరమని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఒకవైపు బండి సంజయ్ పేరు కూడా గట్టిగా వినిపించినప్పటికీ, ఢిల్లీ నేతలు ఈ విషయంలో గుంభనంగా ఉన్నారు. పార్టీలో ఐక్యత, సమన్వయం, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటున్నారు.బీజేపీ అధిష్టానం ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. నామినేషన్ ప్రక్రియలోనే ఢిల్లీ నేతలు కీలక మంత్రాంగం సాగిస్తున్నారు. అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న నేతలు చివరి నిమిషంలో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జులై 1న కొత్త అధ్యక్షుడి పేరు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో రాజకీయ బలాన్ని పెంచే దిశగా ఉంటుందని భావిస్తున్నారు.తెలంగాణలో బీజేపీ బలోపేతం కావాలంటే, సమన్వయ నైపుణ్యం, స్థానిక రాజకీయ డైనమిక్స్‌ను అర్థం చేసుకునే నాయకత్వం కీలకం. ధర్మపురి అర్వింద్ యువ శక్తిని, దూకుడును తెస్తే, ఈటల రాజేందర్ అనుభవం, సమన్వయ నైపుణ్యంతో పార్టీని ఏకతాటిపై నడిపే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి అధ్యక్షుడి పాత్ర కీలకం. ఢిల్లీ నేతలు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

## టైగర్ జోనే దిక్కంటున్న గిరిజనులు

అదిలాబాద్, జూన్ 30 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం అభివృద్ధి చేయడంలో భాగంగా నిర్మల్ జిల్లాలోని మైసంపేట రాంపూర్ గ్రామాలను అధికారులు ఖాళీ చేయించి.. వారికి కొత్త మద్దిపడగ గ్రామంలో పక్కా గృహాలు నిర్మించి పునరావాసం కల్పించారు. పునరావాసం కల్పించి ఏడాది గడిచినప్పటికీ ఇంకా వారికి ఇచ్చిన హామీ ప్రకారం సాగుభూమితోపాటు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వలేదు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. దీంతో ఏం చేయాలో తెలియక అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం కోసం అధికారులు ప్రత్యేకంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ ఈ రెండు గ్రామాలను గత ఏడాది ఖాళీ చేయించారు. దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో పులులకు ఆవాసయోగ్యాంగా ఈ ప్రాంతం ఉంది.

నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ ఈ నాలుగు జిల్లాల సరిహద్దులో మధ్యలో ఈ ప్రాంతం ఉంది. మహారాష్ట్రలోని తడోబా అటవీ ప్రాంతం నుంచి కాగజ్ నగర్ కారిడార్ మీదుగా కవ్వాల్ అభయారణ్యంలోకి ఇప్పుడు రాకపోకలు కొనసాగుతుంటాయి. మరోపక్క మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పెన్ గంగా నది దాటి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు గుండా కవ్వాల్ అభయారణ్యంలోకి పులులు వస్తూపోతూ ఉంటాయి. దీంతో ఈ ప్రాంతం పులులకు ఆవాస కేంద్రంగా ఉండాలని అడవుల్లో ఉండే గ్రామాలు ఖాళీ చేయించేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతేడాది రాంపూర్, మైసంపేట ప్రజలను పునరవాసం కల్పించిన గ్రామంలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. పునరవాసంలో పక్కా గృహాలు, స్పెషల్ ప్యాకేజ్ కింద 15లక్షల పరిహారం, మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తమ గ్రామాన్ని వదిలి పునరావాస ప్రాంతాలకు వెళ్లారు. ఏడాది గడిచినా పునరావాస గ్రామంలోకి వెళ్లిన వారికి ఎలాంటి పరిహారం అందలేదు. భూమి కూడా ఇవ్వలేదు. దిక్కుతోచనీ స్థితిలో ఉపాధి లేక కూలినాలీ చేసుకుంటూ బతుకుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు అటవీ శాఖ అధికారులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పరిహారం, సాగు భూమి ఇవ్వలేదని ప్రజలంతా మళ్లీ పాత గ్రామానికే వెళ్లిపోతున్నారు. అడవికి వెళ్లి గుడిసెలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మైసంపేట, రాంపూర్ గ్రామానికి వెళ్లి అడవిలో గుడిసెలు వేసుకున్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వారితో మాట్లాడి త్వరలోనే తమకు పరిహారం అదేవిధంగా సాగుభూమిని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా కొన్ని రోజులు చూసిన ప్రజలు మరోసారి అధికారుల వద్దకు వెళ్లారు. భూమి చదును ప్రారంభమైందని రాళ్ళు తొలగిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ప్రత్యేకంగా పట్టా పాస్ బుక్కులు అందచేస్తామని తెలిపారు. పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇవ్వడంతో కొంతమంది అక్కడి నుంచి తిరిగి తమ పునరావాస గ్రామానికి వచ్చారు. ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల పునరావాస ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేవని, పిల్లలు చదువుకుందామన్న పాఠశాల లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కేవలం ఒక అంగన్వాడి కేంద్రం మాత్రమే ఉందని, పెద్దపిల్లలను సమీపంలో ఉన్న గ్రామ పాఠశాలకు పంపిస్తున్నట్టు వివరించారు. తమ కోసం నిర్మించిన పక్కా గృహాలు కూడా సరిగా లేవని పగుళ్లు వచ్చినట్టు చూపించారు. గోడలు కిటికీలు బాత్రూంలు కూలిపోయే స్థితికి వచ్చాయన్నారు. తాగునీటి సమస్య తీవ్రతరంగా ఉన్న వేళ హైటికాస్ స్వచ్ఛంద సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని వివరించారు. పాడి పశువులు సైతం మేత కొరత ఉందన్నారు. సమీప గ్రామాల్లోని పొలాల్లోకి వెళ్లి కొనుక్కుంటున్నట్టు వాపోయారు. రకరకాల సమస్యలతో ఇబ్బందులకు గురవడం.. ఉపాధి లేక ఆవేదనతో పదిమంది వరకు మరణించారని మరికొందరు వాపోతున్నారు. పాత మైసంపేట రాంపూర్ గ్రామాల్లో పట్టా భూములు ఉన్నాయని ఆ భూముల్లో మంచి పంటలు పండేవని వివరించారు. ఏడాదిలో మూడు పంటలు తీసేవారమని, పులుల ఆవాసం పేరిట తరమిలేశారని అంటున్నారు. ఇస్తామన్న భూమి, పరిహారం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కూలీనాలి చేసుకుంటూ బతుకుతున్నామని, అది కూడా సరిగా దొరకడం లేదన్నారు. పిల్లల చదువులు ఛిద్రమవుతున్నాయని బడి కట్టిస్తామని చెప్పి ఎలాంటి నిర్మాణాలు చేయలేదన్నారు. అందుకే తాము కొంతమంది పాత గ్రామానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకుని అక్కడ గుడిసెలు వేసుకుంటామన్నారు. మళ్లీ అధికారులు వచ్చి రిక్వస్ట్ చేస్తే తిరిగి వచ్చినట్టు వివరించారు. ఈసారి కచ్చితంగా భూమి పట్టాలు, పరిహారం అందజేస్తామని చెప్పడంతో ఒప్పుకున్నట్టు తెలిపారు. వారంలోపు పరిహారం ఇవ్వకుంటే ఎవరు చెప్పినా వినమని పాత గ్రామానికి వెళ్లి భూములు సాగుచేసుకుంటామంటున్నారు. ఈ గ్రామాల సమస్యలపై అటవీ అధికారులు స్పందించారు. హైటికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు కడెం మండల రేంజ్ అధికారి గీతారాణి.

త్వరలోనే పట్టా పాస్ బుక్కులు, పరిహారం ఇస్తామని తెలిపారు. మద్దిపడగ సమీపంలో 263 ఎకరాల్లో భూములను సాగుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రత్యేక ప్యాకేజీని కూడా అందజేస్తామన్నారు. గ్రామస్తులు మాత్రం వారంలోపు డిమాండ్‌లు నెరవేర్చాలని అల్టిమేటం జారీ చేశారు.

## జూరాల ప్రాజెక్టుకు భారీ వరద.. 14 గేట్లు ఎత్తివేత




మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టు నిండిపోవడంతో అధికారులు 14 గేట్లు ఎత్తి 1.58 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నీటిమట్టం 317.490 మీటర్ల వద్ద ఉండగా, జలవిద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది

# దూకుడు పెంచిన సిట్...

హైదరాబాద్, జూన్ 30 తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే కీలక సమాచారాన్ని రాబట్టింది. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావించిన మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి. ప్రభాకర్ రావుని కూడా ఇటీవలే అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చే స్టేట్మెంట్ల ఆధారంగా ఈ కేసులోని మూలాలను వెలికి తీయాలని భావిస్తోంది.అయితే సిట్ విచారణలో ఆయన సరైన సమాధానాలు చెప్పటం లేదన్న వార్తలు కూడా బయటికి వస్తున్నాయి.ఓవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న పోలీసు అధికారులను విచారిస్తూనే?. మరోవైపు బాధితుల వివరాలను కూడా సిట్ సేకరిస్తోంది. ఇందులో సినీ, రాజకీయ, మీడియా, వ్యాపారవేతలతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలకు సిట్ నోటీసులు జారీ చేసింది. వీరి నుంచి స్టేట్మెంట్లను రికార్డు చేసింది.ప్రస్తుతం ఈ కేసులో బాధితుల వాంగ్మూలాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగానే బీజేపీకి చెందిన ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావ్ స్టేట్మెంట్లను సిట్ నమోదు చేసింది. ఇప్పటికే ఈ కేసులో మాజీ మంత్రి, ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ నుంచి కూడా వాంగ్మూలాలను సేకరించింది. ఇక ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీగా ఉన్న రాధాకృష్ణ వాంగ్మూలాన్ని కూడా జూన్ 27వ తేదీన నమోదు చేసింది.600కుపైగా బాధితులతో కూడిన ఓ జాబితాను కూడా సిట్ సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ జాబితా ఆధారంగా నోటీసులు జారీ చేస్తూ విచారిస్తోంది. వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేస్తోంది. త్వరలోనే మరికొంతమంది రాజకీయ నాయకుల నుంచి వాంగ్మూలాలను సేకరించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎక్కువ మంది నేతలు ఉన్నట్లు తెలిసింది.ఈ ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావ్ తో కూడిన టీమ్ నిరంతరం పని చేసినట్లు సిట్ గుర్తించింది. దాదాపు 4 వేలకు పైగా ఫోన్లు ట్యాప్ అయినట్లు సిట్ వర్గాల మేరకు తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది. సిట్ విచారణతో పాటు బయటికి వస్తున్న వార్తల ఆధారంగా చూస్తే?. ఈ కేసులో బాధితుల సంఖ్య భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారితోనే నిందితుల సంఖ్య ఆగిపోతుందా?? లేక మరికొంత మంది పేర్లు తెరపైకి వస్తాయా అనేది కూడా ఆసక్తికరంగా మారింది.ఇక 2022లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై కూడా సిట్ అధికారుల ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్? కొన్ని వీడియోలను విడుదల చేశారు. కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియోలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ముఖ్యంగా? కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియో, వీడియో రికార్డింగులు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఫోకస్ పెట్టింది. ఈ కేసు ఆధారంగా కీలక సమాచారం కూడా రాబట్టవచ్చని సిట్ భావిస్తోంది.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంది. మొత్తం ఎపిసోడ్ పై సిట్ విచారణకు ఆదేశించింది. అప్పట్నుంచి? ఈ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావ్ అనే అధికారితో అరెస్టుల పర్వం మొదలైంది. ఆ తర్వాత ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా సిట్ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత మరికొంత మంది అధికారులు కూడా అరెస్ట్ అయ్యారు.ప్రస్తుతం బాధితుల నుంచి సిట్ సేకరిస్తున్న వాంగ్మూలాల ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

చర్యలు తీసుకునే విషయంలో కేవలం అప్పటి పోలీసుల అధికారుల వరకే ఈ వ్యవహారం పరిమతవుతుందా..? లేక అప్పటి ప్రభుత్వంలోని కీలక నేతల వరకు వస్తుందా అనేది ఉత్కఠను రేపుతోంది?!

# సున్నం చెరువు నీరు తాగొద్దు..

హైదరాబాద్, జూన్ 30 హైదరాబాద్ లోని మాధాపూర్ సున్నం చెరువులోని నీటి వాడకంపై హైడ్రా హెచ్చరికలను జారీ చేసింది. కొందరు వ్యాపారులు? చెరువు చెంత బోర్లు వేసి? ప్రజల ఆరోగ్యానికి కన్నం పెడుతున్నారని తేల్చింది. కలుషిత జలాలతో మాధాపూర్ పరిసరాల్లో ఉన్న హాస్టల్స్ విద్యార్థుల భవిష్యత్ ను అనారోగ్యం పాలు చేస్తున్నట్లు గుర్తించింది.ఈ చెరువును పునరుద్ధరించే క్రమంలో హైడ్రా అధికారులు.. ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయో అనే అంశాన్ని పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేయించింది.సీసం, కాడ్మియం, నికెల్ లోహాల మోతాదులు అధికంగా ఉన్నాయని ఈ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పీసీబీ హెచ్చరించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉండాల్సిన మోతాదులో కాకుండా.. రెండింతలు, మూడింతలు, 12 రెట్లు అధికంగా ఉండి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయని పీసీబీ పరిశోధనల్లో వెల్లడైంది.అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.01 మిల్లీగ్రాముల సీసం వరకూ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాని సున్నం చెరువు చుట్టూ ఉన్న బోరు నీటిలో 0.073 - 0.122 ఉన్నట్టు పీసీబీ గుర్తించింది. అంటే అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఫర్వాలేదు అనుకునే స్థాయిలో 7 నుంచి 12 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. దీంతో పిల్లల మెదడు చురుకుతనంపై ప్రభావం చూపుతోంది. జ్ఞాపిక శక్తిని తగ్గిస్తుంది. రక్తహీనతకు కారణమవ్వడమే కాకుండా.. బాల్యం, యవ్వన దశలోనే కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, సంతానోత్పత్తిపైనా ప్రభావం చూపుతాయని వైద్యులు చెబుతున్నారు.కాడ్మియం 0.003 వరకూ ఉన్న ఫర్వాలేదు అని అంతర్జాతీయ ప్రమాణాలు చెబుతున్నాయి. అయితే సున్నం చెరువు పరిసరాల్లోని బోరు వాటర్లో 0.007 - 0.010 ఉన్నట్టు వెల్లడైంది. 2 - 3 రెట్లు అధికం ఉంది. అధిక మొత్తంలో ఉన్న కాడ్మియం మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. మూత్రం ద్వారా ప్రొటీన్లు పోవడంతో ఎముకుల బలహీనతకు దారి తీస్తుంది. క్యాన్సర్ వ్యాధికి కారణమవుతుందని ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది.అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం?. ఒక లీటరు నీటిలో 0.02 మిల్లీగ్రాముల మోతాదులో నికెల్ ఉంటే ఫర్వాలేదు. కానీ సున్నం చెరువు చెంత ఉన్న బోర్లలో 0.038 - 0.046 అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. అంటే 2 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. మనం తాగే నీటిలో నికెల్ ఎక్కువ ఉంటే.. చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. కాలేయం దెబ్బతింటోంది. తద్వారా మూత్రపిండాలు దెబ్బతింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక ఒత్తిడికి గురై చిన్న వయసులోనే రక్తపోటుకు కూడా కారణమౌతుందని వైద్యులు చెబుతున్నారు.మరోవైపు సున్నం చెరువు చెంత బోరు నీటిని తాగునీటి అవసరాలకు అమ్ముతున్నవారిపై పోలీసు కేసులను కూడా హైడ్రా నమోదు చేయించింది. ఈ ఏరియాలో ఉండే వాళ్లు? నీటి వాడకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.నగరంలో చేపడుతున్న 6 చెరువుల (మాధాపూర్లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్లోని నల్లచెరువు, అంబర్పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్రుక్ నుద్దౌలా చెరువు) పునరుద్ధరణలో సున్నం చెరువు ఉంది. శేరిలింగంపల్లి, కూకట్ పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపేట, అల్లాపూర్ గ్రామాల మధ్య సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువును కాలుష్యం నుంచి కాపాడి.. మంచి నీరు నిలిచేలా దాదాపు రూ. 10 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.

# కారు పార్టీకి లైఫ్ అండ్ డెత్‌గా జూబ్లీహిల్స్ బైపోల్..

హైదరాబాద్, జూన్ 30 అసలే సిట్టింగ్ సీటు. పైగా పార్టీ ఎమ్మెల్యే చనిపోయారన్న సానుభూతి. అన్నింటికన్నా మించి అధికార కాంగ్రెస్ అన్నింట్లో ఫెయిల్ అయిందని చెబుతున్నాం. ఇలాంటి సమయంలో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి తీరుతామంటోంది బీఆర్ఎస్ పార్టీ. బైపోల్‌లో గెలిచి కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని..అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్సేనన్న సంకేతాన్ని ప్రజల్లోకి పంపించాలని భావిస్తోందట. ఈ ఉపఎన్నికను లైఫ్ అండ్ డెత్‌గా తీసుకుంటోందట కారు పార్టీ.రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు జూబ్లీహిల్స్ ఎన్నికలు సెమీఫైనల్‌గా ఫీల్ అవుతోందట. ఈ ఎన్నికలో గెలవకపోతే క్యాడర్, లీడర్లు ఇంకా చేజారిపోయే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారట. అందుకే ఏం చేసైనా..ఎలాగైనా సిట్టింగ్ సీటును నిలబెట్టుకుని క్యాడర్, లీడర్లతో పాటు..ప్రజల్లోనూ బీఆర్ఎస్ మళ్లీ రాబోతుందన్న నమ్మకం కలిగించాలని ఫిక్స్ అయిందట. అందుకోసం బైపోల్ స్ట్రాటజీపై పెద్ద కసరత్తే చేస్తున్నారట బీఆర్ఎస్ ముఖ్యనేతలు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సమన్వయ బాధ్యతలు ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాసోజు శ్రవణ్‌లకు అప్పగించారట. పైగా డివిజన్‌ల వారీగా మాగంటి గోపినాథ్ సంస్మరణ సభలను నిర్వహిస్తున్నారు.ఇక పబ్లిక్ పల్స్ తెలుసుకునేందుకు ఇప్పటికే జూబ్లీహిల్స్‌లో సర్వే చేయించిన బీఆర్ఎస్‌కు..పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందంటున్నారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపితే..సానుభూతితో పాటు ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న నమ్మకం, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి తమను గెలిపిస్తుందని భావిస్తున్నారట గులాబీ లీడర్లు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ సర్వే రిపోర్ట్ కూడా కారు పార్టీకే సానుకూలంగా ఉందంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు.జూబ్లీహిల్స్ బైపోల్‌ను చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకుంటున్నారట కారు పార్టీ నేతలు.

ఇప్పటివరకు బీఆర్ఎస్ ఏ బైపోల్‌ను ఫేస్ చేసినా అయితే కేటీఆర్ లేకపోతే హరీశ్‌రావు ఇంచార్జ్‌గా ఉంటూ వచ్చారు. కానీ జూబ్లీహిల్స్‌కు వచ్చేసరికి కేటీఆర్, హరీశ్ ఇద్దరినీ రంగంలోకి దించాలని భావిస్తున్నారట గులాబీ బాస్. బోరబండ, రహ్మత్ నగర్, జూబ్లీహిల్స్ బస్తీల్లో హరీశ్‌రావుకు.. యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్ క్లాస్ ఏరియాల్లో కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగిస్తారని అంటున్నారు. ఈ ఇద్దరు నేతలతో అటు క్లాస్, ఇటు మాస్ పబ్లిక్‌ను అట్రాక్ట్ చేసి ఈ ఎన్నికల్లో గట్టెక్కాలని ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్.గతంలో జరిగిన ఏ ఉప ఎన్నికలో కూడా కేటీఆర్, హరీశ్ ఒకే నియోజకవర్గంలో పని చేయలేదు. నారాయణ్‌ఖేడ్ మొదలు..కంటోన్మెంట్ వరకు..ఏ ఉపఎన్నిక అయినా అయితే కేటీఆర్ లేకపోతే హరీశ్‌రావుకు బాధ్యతలు ఇస్తూ వచ్చారు కేసీఆర్. ఫస్ట్ టైమ్ జూబ్లీహిల్స్ బైపోల్ బాధ్యతలను ఇద్దరు నేతలకు అప్పగించనున్నారట. సేమ్‌టైమ్ ఎక్కువ శాతం రోడ్ షోలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అనుకుంటున్నారట.

ప్రతీ డివిజన్‌కు ఓ మాజీ మంత్రిని ఇంచార్జ్‌గా నియమించి..అవసరమైతే జిల్లాల నుంచి క్యాడర్, లీడర్లను తెప్పించి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని స్కెచ్ వేస్తున్నారట.ప్రతీ వంద ఓటర్లకు ఓ అబ్జర్వర్‌ను పెట్టి..సాధ్యమైనంత ఎక్కువ మంది ఓటర్లను కలిసి భారీ మెజార్టీతో గెలిచే ప్లానే వేస్తోందట బీఆర్ఎస్ పార్టీ.

గ్రేటర్‌లో తాము చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వచ్చాక తెచ్చిన హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో చేసిన నష్టాన్ని వివరించాలని పకడ్బందీ వ్యూహం రచిస్తోందట కారు పార్టీ. మరీ బీఆర్ఎస్ వ్యూహాలు ఎంత వరకు సక్సెస్ అవుతాయో.. బైపోల్‌లో గెలుపోటములు ఎలా ఉంటాయో చూడాలి

# నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

## -నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బీసీ రాయ్

## -వైద్యులందరికీ నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు




వైద్యో నారాయణో హరి అన్న నానుడి నిజం. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసే నిరం తర సేవలకు ఈ మాత్రం గుర్తింపు చాల దేమా! ప్రతి వృత్తీ దేనికదే సాటి అయిన ప్పటికీ వైద్య వృత్తి వాటికి భిన్నమైనది. మృత్యువు చివర అంచులదాకా వెళ్లిన నిరంతర వారికి ప్రాణం పొసే శక్తి ఈ వృత్తికి ఉంటుంది. అందుకే వైద్య వృత్తి పవిత్రమైనది. మన దేశంలో ప్రతియేటా జూలై 1న నేషనల్ డాక్టర్స్ డే ని జరుపుకుంటున్నాం. ప్రముఖ వైద్యు డు డా. బీసీ రాయ్ గౌరవవార్థం ఈ రోజు న నిర్ణయించారు. ఈయన 1882 జూలై 01 న జన్మిం చారు. మన దేశంలో వైద్య రంగా నికి ఎనలేని సేవలందించిన బీసీ రాయ్ గౌర వర్థం ఆయన జన్మ దినాన్ని డాక్టర్స్ డే పాటిస్తున్నారు. డాక్టర్ బీసీ రాయ్ పుట్టినరోజు ..మరణించిన రోజు ఒక్క రోజు .. జూలై ఒకటో తేదీ కావడం విశేషం. ఆయన 1962 జూలై ఒకటో తేదీన పొయాడు .డాక్టర్స్ బి.సి. రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లాలోని బకిమ్ లో జన్మించారు. ఈయన పూర్తిపేరు బిధాన చంద్ర రాయ్.తండ్రి ప్రకాశ్ చంద్ర ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్. బీసీ రాయ్ తోబుట్టువులు ఐదుగురు తన 14 వ యేట తల్లిని కొల్పో యారు. అవివాహితుడైన బీసీ రాయ్ తన ఆస్తు లతో పాట్నాలో ఓ ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవలకు అంకితం చేశారు. బీసీ రాయ్ 1909–11 మధ్య కాలంలో ఇంగ్లండ్ లోని సెంట్ బర్త్ లో ఎమ్మార్సీపీ, ఎఫ్ ఆర్సీఎస్ డిగ్రీలు పొందడానికి చదువు కొన సాగించి 1911లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కోలోకతా మెడికల్‌లో కొంతకాలం అధ్యా పకుడిగా పనిచేశారు. ఈయన జాదవ్‌పూర్ టీబీ హాస్పిటల్ , ఆర్జీ ఖార్ మెడికల్ కాలజీ ,కమలా నెహ్రూ హాస్పిటల్ ,విక్టోరియా ఇన్‌స్టిట్యూట్ , చిత్త రంజన్ క్యాన్సర్ హాస్పిటల్ మొదలైన సంస్థలు నెలకొల్పాడు. 1926లో ప్రత్యేకంగా మహిళల కోసం, పిల్లల చిత్తరంజన్ సేవా సదన్ అనే వైద్య శాలను ఏర్పాటు చేశారు. మహిళలకు నర్సింగ్ శిక్షణ కోసం ఒక శిక్షణా సంస్థమా ఏర్పాటు చేశాడు.1925లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. బారక్ పూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ బెంగాల్ గా పేరొందిన సురేంద్రనాథ్ బెనర్జీని ఓడిం చారు.1922–28 మధ్యకాలం కోల్‌కతా మెడి కల్ జర్నల్‌కు సంపాదకత్వ బాధ్యతలు నిర్వ ర్తించారు. 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకమయ్యారు. 1993 లో కోల్‌కత్తా నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. 1942 లొ కొల్‌కత్తా విశ్వ విద్యాయానికి వైస్ చాన్సలర్‌గా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా నియమింపబడ్డారు.విద్యా,వైద్య రంగాల్లో ఈయన సేవలకు 1944లో గౌరవ డాక్టరేట్‌కు ప్రదానం చేశారు. 1948 జన వరి 13న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.1961లో ఫిబ్రవరి 4న ఈయన భారత రత్న వరించింది. వీరి జయంతి రోజైన జూలై ఒక టినే వర్ధంతి కూడా కావడమే విశేషం. ఈయన స్మారకార్థం ప్రతీ ఏడూ జూలై ఒకటన తేదీన వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 1962లో ప్రకటించింది .వివిధ రంగా ల్లో సేవలు అందించిన వారికి 1976 నుంచి డాక్టర్ బీసీ రాయ్ పేరిట అవార్డులను ప్రదానం చేస్తున్నారు. నేటి వైద్యులకు, వైద్య విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బీసీ రాయ్.

# గోరింటా పూసింది కొమ్మా లేకుండా..

## -ఆషాడమాసంలో గోరింటాకు ఎందుకు పెట్టుకోవాలి?



ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు... గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాఢం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే...

జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షపు నీటిలో నానక తప్పదు. ఇక పొలం పనులు చేసుకునేవారు, ఏరు దాటాల్సి వచ్చేవారు... ఈ కాలంలో కాళ్లూ, చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది.ఆషాఢమాసం నాటికి గోరింట చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటను కోయడం వల్ల చెట్టుకి ఏమంత హాని కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి.

ఆషాఢం నాటికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాలబారిన పడకుండా చేస్తుంది గోరింట.

ఆషాఢంలో కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట, వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్న మనసు, మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది.వేళ్లకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదరుగానే కాకుండా గోళ్లు పెళుసుబారిపోకుండా, గోరుచుట్టు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

ఆయుర్వేదం ప్రకారం గోరింటి ఆకులే కాదు... పూలు, వేళ్లు, బెరడు, విత్తనాలు... అన్నీ ఔషధయుక్తాలే! గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెని వాడటం మన పెద్దల చిట్కావైద్యంలో ఉన్నదే! కేవలం ఆషాఢంలోనే కాదు... అట్లతద్దినాడూ, శుభకార్యాల సందర్భంలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తూ ఉంటారు. అలా ఏడాదికి కొన్నిసార్లైనా గోరింట అందించే ఆరోగ్యాన్ని అందుకోవాలన్నది పెద్దల ఉద్దేశం కావచ్చు.

ఆషాఢంలో గోరింట పెట్టుకోమన్నారు కదా అని చాలామంది ఎక్కడపడితే అక్కడ దొరికే కోన్ల మీద ఆధారపడుతూ ఉంటారు. గోరింట మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్లలో, కృత్రిమంగా ఎరుపు రంగుని కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల ఆరోగ్యం మాట అటుంచితే అలెర్జీలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఆషాఢంలో పుష్కలంగా లభించే గోరింటాకుని వాడుకునేందుకే ప్రాధాన్యతని ఇవ్వాలి.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులు 37 ,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## వి. హెచ్. పి.ఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 30 స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మందమరి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు డిమాండ్లను వివరించారు. వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలన్నారు. ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలన్నారు. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలన్నారు.

ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్థవంతంగా అమలుకై వెంటనే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలు వెంటనే నియమించాలన్నారు. ఆర్టీసి బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం రైలులో ఉచిత ప్రయాణం కల్పించాలనీ ప్రతి జిల్లాలో తీవ్ర వైకల్య వ్యక్తులకు పునరావాస సదనాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా యాదగిరి గుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతి మాదిరిగా వికలాంగులకు ప్రత్యేకంగా ఆసుపత్రి, శిక్షణా, ఉత్పత్తి పునరావాస సదనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల స్వయం సహాయక సంఘాలను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసి పాత సంఘాలను బలోపేతం చేయాలన్నారు. మరియు మనోవికాస కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి సిబ్బందికి హెచ్ఎర్ పాలసీ వర్తింప చేయాలన్నారు. ప్రతి వికలాంగునికి యాభైలక్షల విలువ గల ఆరోగ్య భద్రత భీమా కార్డు ఇవ్వాలనీ వికలాంగులైన కాంట్రాక్ట్, అవుట్సోర్స్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలన్నారు.వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో 6 లక్షల కనీస ఆధాయ పరిమితి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు
ఇందూరి రమేష్ మండల అధ్యక్షుడు
బొద్దుల బుచ్చి రాజం
దురిశెట్టి లక్ష్మణ్
మాదావి షేక్ రావు
కొంతం రాజు
భూక్య కిషన్
భూక్య మంజు
నాయిని చిలకయ్య
దర్శనాల నరసయ్య
బానోతు సుశీల జిల్లా మహిళా అధ్యక్షురాలు
బానోతు అఖిల తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల జిల్లా ,జూన్ 30:(ప్రజాబలం ప్రతినిధి)జిల్లాలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించబడుతున్న నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్ (ఎన్ఎస్ పిసి)-2025 పోస్టర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా సోమ వారం ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకుపర్యావరణ పరిరక్షణ లో భాగంగా నీటి సంరక్షణ, చెట్లు నాటడం,తడి పొడిచెత్త వేరుచేయడం అనే అంశాల మీద అవగాహన కల్పించాలని , క్విజ్ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ పాముల దేవయ్య, డి వై ఎస్ ఓ రాందాస్ పాల్గొన్నారు.

"హరిత ది వే ఆఫ్ లైఫ్"అనే నినాదంతో ఈ పోటీ జులై 1 నుండి ఆగస్టు 21, 2025 వరకు దేశవ్యాప్తంగా జరగనుంది. ఆగస్టు 30న ఫలితాలు ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొనవచ్చని వారు సూచించారు.ఈ పోటీని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో, కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖల సహకారంతో నిర్వహిస్తున్నారు.పోటీలో విద్యార్థులు మొక్కలు నాటడం, చెత్త వేరు చేయడం, నీటి సంరక్షణ వంటి అంశాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. పోటీకి సంబంధించిన నమోదుకు, క్విజ్ పోటీకి సంబంధిత లింకులు కూడా విడుదల చేశారు.పోటీ గమ్యం: విద్యార్థుల్లోపర్యావరణంపై చైతన్యం కలిగించడమే.
గ్రూపులు:
%ూ% గ్రూప్: 1వ తరగతి – 5వ తరగతి
%బీ% గ్రూప్: 6వ తరగతి – 8వ తరగతి
%ఔ% గ్రూప్: 9వ తరగతి – 12వ తరగతి
%ఆ% గ్రూప్: డిగ్రీ, పీజీ, రీసెర్చ్
%జు% గ్రూప్: ఇతరులు
పోటీ వివరాలకు:
https://ecomitram.app/nspc
వీక్షించగలరు.

## ప్రజావాణి విన్నపాల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 178 అర్జీలు



హైదరాబాద్, జూన్ 30: ప్రజావాణి విన్నపాల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరులు తమ సమస్యలను నేరుగా మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యంగా పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు, ఆస్తి పన్ను సంబంధిత ఫిర్యాదులు అధికంగా అందినట్లు అధికారులు తెలిపారు. మేయర్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. పౌరులు తమ ఫిర్యాదులను ప్రజావాణికి నేరుగా వచ్చి విన్నవించినా, ఆన్ లైన్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్ ద్వారా తమ సమస్యలను తెలియజేసిన అట్టి సమస్యలు కూడా ప్రాధాన్యతనిచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా మార్చడానికి పౌరుల భాగస్వామ్యం అవసరమని ఆమె పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్ వి కర్ణన్ మాటాడుతూ ప్రజావాణి లో వచ్చిన విన్నపాలను వేగవంతంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఆయా విభాగాల అధికారులు తమ కు శాఖ కు సంబంధించిన విన్నపాలను బాధ్యత వహించాలని అందుకుని వచ్చిన ప్రతి దరఖాస్తు విషయం లో పరిశీలన చేసి పరిష్కరించే దిశ గా చర్యలు తీసుకోవాలన్నారు.

జాప్యం చేసిన వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 71 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 9, శానిటేషన్, విజిలెన్స్ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ విభాగం 3, ఫైనాన్స్, ఎస్టేట్, స్పోర్ట్స్, యు.బి.డి, సికింద్రాబాద్ జోన్, కూకట్ పల్లి జోన్, హౌసింగ్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 107 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 49, సికింద్రాబాద్ జోన్ లో 25, శేరిలింగంపల్లి జోన్ లో 13, ఎల్బీనగర్ జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 9, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఆర్జీ అందింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్, సత్యనారాయణ, రఘు ప్రసాద్, సిసిపి శ్రీనివాస్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి లు వెంకన్న, గంగాధర్, ప్రదీప్ రంజిత్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, రెవెన్యూ జి సి వాణిశ్రీ డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర రావు, ఏ ఈ బాలాజీ, ఎస్ ఎన్ డి పి డిప్యూటీ సి ఈ పి వి రావు, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్ మహమ్మద్ దుర్ధన భాను, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు...

## ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి : మేడిపల్లి సత్యం

### బోయినపల్లి మండల నిర్వాసితులతో సమావేశం
### గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరు




రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 30, (ప్రజాబలం ప్రతినిధి)మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, 18 ఏండ్లు నిండిన యువతకు పరిహారం రాలేదని, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్, స్కూల్ బిల్డింగ్ పరిహారం రాలేదని ఇతర సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. మానవతా దృక్పథంతో అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం, మిగతా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరుస్తామని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

కొదురుపాకలో గురువారం, వరద వెల్లిలో శుక్రవారం, నీలోజిపల్లిలో శనివారం రోజుల్లో రెవెన్యూ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన దరఖాస్తులను 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆయా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో ఎస్బీసీ రాధాబాయ్, బోయినపల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్.,



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 30 (ప్రజాబలం ప్రతినిధి)ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పదవీ విరమణ పొందిన 34 మంది జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు



హైదరాబాద్, జూన్ 30: ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో వివిధ కేటగిరీల లో పనిచేసిన 34 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం పదవీ విరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.

పదవీ విరమణ పొందిన వారి వివరాలు:

జకీర్ హుస్సేన్, సూపరింటెండెంట్ ఇంజనీర్, కె.క్రిష్ణ, గ్రేడ్-2 మున్సిపల్ కమీషనర్, వి.గోపి, కె.సత్యనారాయణ రావు, సూపరింటెండెంట్ లు, రఘు, సీనియర్ అసిస్టెంట్, టి.రాజు, జూనియర్ అసిస్టెంట్, కె.చిత్ర, పి.సత్యనారాయణ, ఆర్.యాదగిరి శానిటరీ జవాన్ లు, ఎం.ఈశ్వర్, హెవీ వెహికల్ డ్రైవర్, ఎస్.రమేష్, కె.రఘు చౌకీదార్ లు, బి.రాం రెడ్డి, ఎలక్ట్రీషన్, పి.రాజయ్య, టి.అంజయ్య, కె.విజయ, లీలా భాయి, పి.యాదమ్మ పి.హెచ్ వర్కర్లు, ఎస్.సదానందం, రమేష్, కె.బాబు రావు, శ్రీనివాస్ కామాటీలు, కళావతి, శంకరమ్మ, కె.దుర్గమ్మ, శాహెదా భాను కామటన్ లు, జి.మల్లప్ప వాచ్ మెన్, మహమ్మద్ ఆరిఫ్ అలీ, మాలి, పి.యాదయ్య, పరశురాం మజ్దూర్ లు, బి.ఎస్.నర్సింగ్ రావు, పద్మ, జమాలమ్మ స్వీపర్లు

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ వేణుగోపాల్, వి.ఎం.సి లు జీవన్ కుమార్, శారద, సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

### కోడెలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
### తిప్పాపూర్ గోశాలలో 137 జతల కోడెల పంపిణీ.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను,274 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కోడెలను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రాజన్న ఆలయ ఈవో రాధా బాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,



గోశాల కమిటీ సభ్యులు రాధాకృష్ణారెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలి.

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీ కల్పించాలని ( టి యు డబ్ల్యూ జె హెచ్ 143) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా కోరారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువ మంది జర్నలిస్టులు ఉన్నారని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థలవారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా కచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డీఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీ అందే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్, సాగర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్, దుబ్బాక రాజు, మధు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ఒక పూటైన మన వంతు బాధ్యతగా ఆహారం అందిద్దాం.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1529 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, భీమేశ్వరాలయం, రాజన్న ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కామారపు జయ శ్రీ ( టీచర్) పదవి విరమణ సందర్భంగా అమెరికాలో స్థిరపడ్డ ఆమె కూతురు, అల్లుడు వాసంతి, లోగ ప్రభాకరన్ దంపతులు, మనుమరాలు అన్విత, విస్మిత, కుమారుని జ్ఞాపకాలలో బా శెట్టి అంజలి - రవీందర్ దంపతులు, సోమవారం సందర్భంగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత - సతీష్ దంపతులు కుమారుని పుట్టినరోజు సందర్భంగా సిరిసిల్ల వాస్తవ్యులు అబ్దుల్ గఫూర్ - సమ్రీన్ దంపతులు, మనమరాలి బారసాల సందర్భంగా వోఝ్జల రాజన్న శర్మ - ఉమా దంపతులు, మరియు శాశ్వత దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఏంటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వేణు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 157 దరఖాస్తుల రాక

### అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 30 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి అందులో రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహాదారులుగా అంతడుపుల నాగరాజు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 30:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సలహాదారులుగా మందమర్రి పట్టణానికి చెందిన తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజును నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలని పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేసింది. అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ సభ్యులుగా గుమ్మడి వెన్నెల గద్దర్, ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, సుద్దాల అశోక్ తేజ, నరసింగరావు, జయరాజ్, సంగీశెట్టి శ్రీనివాస్, ప్రొఫెసర్ కోయి కోటేశ్వర్ రావు, డాక్టర్ పసునూరి రవీందర్, దరువు ఎల్లన్న, అంతడుపుల నాగరాజు, ఏపూరి సోమన్న, ఉస్తాద్ డాక్టర్ చౌదరిపల్లి రవికుమార్, నేర్నాల కిషోర్, పల్లె నరసింహ, డాక్టర్ ఖాజా పాషా, యాకూబ్, జూకంటి జగన్నాథం, దరువు అంజన్న, డాక్టర్ మామిడి హరికృష్ణ లను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.
### 37 మందికి రూ.38 లక్షల లోన్ బీమా చెక్కులు.
### ఇద్దరికి ప్రమాద బీమా రూ. 20 లక్షలు పంపిణీ.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 30 (ప్రజాబలం ప్రతినిధి)**స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి రూ. 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి రూ. 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి రూ.7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి రూ.2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి రూ.13,04,133 మొత్తం రూ. 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాద్యులకు అందజేశారు.

ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీఅలాగే ముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తూ మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

### ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబంధించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 30:** జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వారియొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్ల, రెవెన్యూ, భూ-భారతి, మున్సిపాలిటీలు, వివిధ రకాల ఫించన్లు, ల్యాండ్ అండ్ సర్వే, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా కో-ఆపరేటివ్ శాఖ, కరెంట్, ఇతర శాఖల సంబందించి మొత్తం 97 ఆర్జీలను స్వీకరించామని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసి అందజేశామని, సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణ ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడమేనని, తిరస్కరణకు గురైన దరఖాస్తులపై రిమ్మార్కులు వ్రాయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో ఆర్డి ఓ హరిప్రియ,డిఇఓ విజయకుమారి, డియం సివిల్ సప్లయ్ అధికారి సుగుణబాయి,గృహనిర్మాణ శాఖ పిడి రమణమూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ పంపును ప్రారంభించిన మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జూన్ 30 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా : అందోల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా,రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, వట్టిపల్లి మండలంలోని, మేడికుంద, చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన(, హెచ్ పి ) పెట్రోల్ పంపును ప్రారంభించారు, అనంతరం మండలంలోని మేడికుంద గ్రామ మాజీ సర్పంచ్ మొగులయ్య, కుమారుడు నరేష్,( 34) మృతి చెందిన సమాచారం తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు, సురేష్, మరణం బాధాకరమన్నారు, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా మన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ర్చర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, మాజీ జెడ్పిటిసి రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి జానయ్య, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్లు పాల్గొన్నారు,



# విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలి

**అంబుజీ పురానిక్ ని సన్మానిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు వి జనర్సింగరావు, జే లక్ష్మీనారాయణ, వి దుర్గ ప్రసాద్, జి రాఘవేందర్, కే బాబు తదితరులు**




జియాగూడ : ఉద్యోగ పదవి విరమణ అనంతరం జీవితం ప్రశాంతంగా గడపాలని ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఉల్కుందకార్ నర్సింగ్ రావు ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం జియాగూడలోని భారత అభ్యుదయ ఉన్నత పాఠశాల లొ గత 37 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, ఎన్ సి సి ఉపాధ్యాయులుగా తన విశిష్ట సేవలు అందించిన అంబుజి పురానిక్ ఈరోజు పదవి విరమణ చేశారని. తెలిపారు వారిని స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కోరారు. పదవీ విరమణ పొందిన అంబుజిపురాక్ తన విశ్రాంత జీవితం ప్రశాంతంగా కొనసాగించాలని వారికి దేవుడి కృప ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జే దేవేందర్, జే లక్ష్మీనారాయణ, వి దుర్గాప్రసాద్, జి రాఘవేందర్, కే బాబు, ఎ సత్యనారాయణ, కే ఎన్ రాహుల్ మోహన్, ఎం కేశవ్, హెచ్ సుధాకర్, సి మహేష్, కే కమల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# విదురా బ్లడ్ బ్యాంక్ సీజ్

ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లో విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు వేల బ్లడ్ శాంపిల్స్,ప్లాస్మా ప్లేట్ లెట్స్ ను డీఎం హెచ్వో కళావతి భాయి,సిబ్బంది సోమవారం సీజ్ చేసారు. బ్లడ్ బ్యాంక్ పేరిట అక్రమంగా బ్లడ్ ను విదురా బ్లడ్ బ్యాంక్ సెంటర్ నిర్వాహకులు అమ్ముకుంటున్నారని అధికారులు నిర్ధారించారు.....

# ముకేశ్ గౌడ్ మాజీ మంత్రి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు. బద్దం సతీష్ గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ పెద్దలు, ప్రభుత్వ పెద్దలు దిగవంగత మాజీ మంత్రి ప్రజా నాయకుడు ఎమ్. ముకేశ్ గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నిర్ణయించినందులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్ కార్పొరేషన్,గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్ గౌడ్ ధన్యవాదములు తెలుపుతూ అయొక్క విగ్రహం కోఠి ఉమెన్స్ కాలేజ్ వద్ద కానీ ఎమ్ జే మార్కెట్ వద్ద కానీ ఏర్పాటు చేయాలని మనవి. రేపు ముకేశ్ గౌడ్ జయంతి సందర్భంగా ఈ ప్రకటన గోషామహల్ నియోజకవర్గం లోని ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యాక్రమంలో ఫోరమ్, మరియు పార్టీ సభ్యులు, రాధా కృష్ణ, చేతన్,నరేందర్, లోహిత్, జి. గోవింద్ రాజ్ అశోక్, గణేష్, చెందు, నవీన్ గౌడ్, శ్రీ హరి,హారిక, సురేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల .యోహన్, ఏబూసి. సంపత్,




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 30** శనివారం రోజున హైదరాబాద్ కేంద్రంలో గల మహా టీవీ న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నామని హుజురాబాద్ టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు యోహన్, సంపత్ లు అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం దిశగా జర్నలిస్టుల పనిచేస్తుంటే తమ రాజకీయ ప్రయోజనాల కోసం మీడియా సంస్థల కార్యాలయాలపైనా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వారు చేసే అభివృద్ధి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలిసే విధంగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్థంగా జర్నలిస్టులు పనిచేస్తుంటే సొంత ప్రయోజనాల కోసం కృషి చేస్తుంటే ఒక పార్టీకి చెందిన నాయకులు మీడియా సంస్థల పైన దాడి చేయడం మీడియా హక్కులను కాల రాయడమేనని, దాడులకు భయపడేవారు జర్నలిస్టు కాదని జర్నలిస్టుగా పనిచేసే ప్రతి ఒక్కరి లక్ష్యం నిజాలను నిర్భయంగా రాయడమైనవి అన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృత్తం అయితే రాష్ట్రవ్యాప్తంగా టీ డబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు.

## ఘనంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు పొనగంటి సంపత్ కుమార్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ప్రారంభం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 30** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం(పొనగంటి సంపత్ కుమార్) పిఎస్ కే ఫౌండేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పొనగంటి సంపత్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో పొనగంటి సంపత్ (పిఎస్ కే) ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పి ఎస్ కే ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాము అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పొనగంటి కొమురయ్య,పోనగంటి సురేష్ (జెమిని) కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల సంచలన నిర్ణయం

## మద్యపానం నిషేధిస్తూ తీర్మానం

## ఉల్లంఘనలు అతిక్రమిస్తే 50 వేల రూపాయల జరిమానా



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 30 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా : అందోల్ నియోజకవర్గం చౌటాకూర్ మండల పరిధిలో గల బొమ్మరెడ్డిగూడెం, గ్రామంలో అనునిత్యం బెల్ట్ షాప్ ల ద్వారా, మద్యాన్ని విక్రయించేవారు, దీంతో ఆ గ్రామస్తులు మద్యానికి బానిసలై, సమయపాలన లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ, మద్యం తాగి మందుబాబులు సింధు లేస్తున్నారు,దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇది గమనించిన ఆ గ్రామ యువజన సంఘాల నాయకులు, అందరూ కలిసి ఆదివారం గ్రామంలో సమావేశం నిర్వహించి, తీర్మానం చేశారు, తమ గ్రామంలో ఏ ఒక్కరు కూడా నేటి నుంచి మద్యం విక్రయించరాదని, గ్రామంలోని యువజన సంఘాల నాయకులు తెలిపారు, ఎవరైనా ఉల్లంఘనను అతిక్రమిస్తే, 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, గ్రామ యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు, దీంతో గ్రామస్తులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.....

# జమ్మికుంట రూరల్ నూతన సిఐ బాధ్యతల స్వీకరణ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 30** జమ్మికుంట రూరల్ సిఐగా కే లక్ష్మీనారాయణ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, యువత గాని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 30:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు, సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.

స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 85 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 39, గృహ నిర్మాణ శాఖకు 16, ఉపాధి కల్పనకు 03, పెన్షన్ 06, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు.

**ఉద్యోగ విరమణ కాదు ఆరోగ్య రిత్య విరమణ.**
**ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు.**
**మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 30 :** మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి చిట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, ఏటూరు నాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, వాజేడు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ లు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం కలెక్టర్ స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ధి పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు.



పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, మండల అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, అత్యాయత్నం, హత్య కేసులలో నిందితులుగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న నలుగురిపై పిడి యాక్ట్ అమలు.


**నిందితులకు పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి, వేములవాడ పట్టణ సిఐ ఆధ్వర్యంలో సోమవారం చర్లపల్లి జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఒక ప్రకటనలో తెలిపారు.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం 1), బైరెడ్డి వినయ్(28) తండ్రి రాజు, నివాసము కోనాయపల్లి, వేములవాడ. 2), ఈర్ల సాయి (24) తండ్రి మురళి, నివాసము ఉప్పుగడ్డ, వేములవాడ టౌన్,3) వస్తాద్ అఖిల్ (22) తండ్రి శ్రీనివాస్, నివాసము ఉప్పుగడ్డ, వేములవాడ టౌన్,4) నే దూరి రాజేష్ (30) తండ్రి రాజనర్సు, వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లె నివాసం.

వేములవాడ పట్టణానికి చెందిన బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, నే దూరి రాజేష్, అనే నలుగురు వ్యక్తులు గతంలో గంజాయి కేసులలో, హత్యాయత్నం కేసులలో, హత్య కేసులలో నిందితులుగా ఉండి శిక్షలు అనుభవించినప్పటికీ వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానప్పటికీ తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పై నలుగురు నిందితులు వ్యవహరిస్తున్నందున నిందితులపై జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, మేదూరి రాజేష్ లకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం రోజున నిందితులను చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది.

జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్ పై పాత కేసులలో ఉన్న నేరస్తులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్టు అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.




# అన్న ఇంటిని తగలబెట్టిన తమ్ముడికి ఐదేళ్ల జైలు శిక్ష.

**తమ్ముడు చేతిలో తగలబడిన అన్న ఇంటి కేసులో నిందితుడికి 5 సంవత్సరాల కఠిన జైలు శిక్షతోపాటు,1,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్ జడ్జ్ లక్ష్మణ చారి సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి తెలిపారు.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి,( ప్రజాబలం),** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాల నరసయ్య తన భార్యతో కలిసి నివాసం ఉండేవాడు. అతనికి తన తమ్ముడు మల్లయ్య తో భూ వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న మల్లయ్య, 2019 జూన్12 తేదీ రాత్రి 11 గంటల సమయంలో నరసయ్య ఇంటికి నిప్పంటించాడు. ఈ ఘటనపై నరసయ్య తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై శేఖర్ కేసు నమోదు చేసి మల్లయ్యను రిమాండ్ కు తరలించారు. అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీప్రసాద్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్ ఐ నాయుడు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్లు నవీన్, రాజేందర్లు 8 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. సాక్ష్యాలను పరిశీలించిన జడ్జ్ నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సి ఐ మొగిలి తెలిపారు.

# పేదల ఇండ్లు కూల్చివే సహించం ఎంపి ఈటల

మేడ్చల్ పేదల ఇండ్లు కూల్చితే సహించబోమని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదల బతుకులతో చెలగాటాలు ఆడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. జవహర్ నగర్ పోరుబాట శాంపిల్ మాత్రమేనన్న ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడం ఆపకుంటే యుద్ధానికి పేదల పక్షాన పోరాటానికి నేను సిద్ధమన్నారు. బస్సు యాత్ర, పాద యాత్రలతో పేదలకు నాయకత్వం వహిస్తానని ప్రభుత్వంపై పోరుబాట సాగించి వారికి అండగా ఉంటానని తెలిపారు. బడాబాబుల భారతం పడుతామనుకుంటే హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల ఇండ్లు కూల్చడం మానాలని, పేదలు 20 ఇండ్ల క్రితం నుంచి ఇండ్లు, గుడిసెలు నిర్మించుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు .

# కురువలను చిన్నచూపు చూస్తున్న మంత్రాలయం టిడిపి అధిష్టానం...

కౌతాళం మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి అధిష్టానం చిన్న చూపు చూస్తుందని కురువ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి మరియు కౌతాళం మండలం కురువ సంఘం అధ్యక్షులు కురువ వీరేష్ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో నీ నాలుగు మండలాలలో ఉన్న 7 సహకార సంఘాల సొసైటీ లలో కురువలకు ఒక్క సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వకుండా ... అవమానపరిచిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, నియోజకవర్గ నాయకత్వానికి అభినందనలు.. మంత్రాలయం నియోజకవర్గం లో 30 వేల నుంచి 35 వేల దాకా కురువలు ఓటర్లుగా ఉన్నారని ఇంతమంది ఓటర్లు ఉన్న నియోజకవర్గ నామినేటెడ్ పోస్టులకు అర్హత కల్పించకుండా చిన్న చూపు చూడడం తగదని హెచ్చరించారు... గత ప్రభుత్వ పాలకులు కురువలకు మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో రాష్ట్రస్థాయిలో కూడా పదవులు కల్పించారని ఇప్పుడున్న మంత్రాలయం టిడిపి అధిష్టానం దాన్ని ఒకసారి గుర్తుచేసుకొని నాలుగు మండలాలలో అవకాశం ఉన్నచోట కురువలకు ప్రాధాన్యత ఇవ్వాలని లేనియెడల తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రభావం ఉందని ఆరోపించారు.. నాకు కౌతాళం సొసైటీ డైరెక్టర్గా అవకాశం కల్పించిన ఆ పదవికి నేను రాజీనామా చేస్తున్నట్లు పత్రికా సమావేశంలో ప్రకటించారు.. రానున్న రోజుల్లో కురువలను ఇలాగే చిన్న చూపు చూసుకుంటూ పోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు... ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు శివకుమార్ రమేష్ బీరప్ప అనూమేశ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిఅరెస్ భవన్ స్వాధీనం చేసుకోవాలి



## గాంధీ భవన్ లో సంపత్ కుమార్ ఏఐసీసీ కార్యదర్శి, సురేశ్ కుమార్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, అల్లం భాస్కర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కోట్ల శ్రీనివాస్

**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**యుద్ధప్రాతిపదికన బిఅరెస్ భవన్ ని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు, సీఎం కి విజ్ఞప్తి

గత 20 ఏండ్ల లో బిఅరెస్ భవన్లో ఎం జరిగింది అనే దానిపై ఆధారాలు రెడీ పెట్టాం

తెలంగాణ ప్రాంత అభివృద్ధి తెలంగాణ సంప్రదాయం పెంపొందిస్తారని ఆనాడు ప్రభుత్వం భూమి కేటాయింపు చేసింది

తెలంగాణ భవన్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి

నేరస్తులకు, రౌడీ ముకలకు అడ్డాగా బిఅరెస్ మారింది.

రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు బిఅరెస్ ఆఫీస్ నుండి జరుగుతున్నాయి

బిఅరెస్ భవన్ ను ప్రభుత్వం జప్తే చెయ్యాలి

బిఅరెస్ కార్యకలాపాలు అక్కడి నుండి తరలించాలి

బిఅరెస్ భవన్ లో టీవ్ ఛానెల్ నడిపించి యాంకర్ కు కారకులు అవుతున్నారు

పోలీసు కథనాలు స్పష్టం చేస్తున్నాయి జర్నలిస్టు స్వేచ్ఛ మృతికి సంతోష్ రావు సన్నిహితుడు పూర్ణ చందర్ కారణమని

తెలంగాణ ప్రభుత్వం రాయితీలను వెనక్కి తీసుకుని స్థలం స్వాధీనం చేసుకోవాలి.

రాజకీయ పార్టీగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రజలకు చేరవేస్తారని ఆనాడు ప్రభుత్వం ఇచ్చింది

కానీ నియమ నిబంధనలకు విరుద్ధంగా బిఅరెస్ భవన్లో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

చందాలు వేస్కున్నామనే బిఅరెస్ పార్టీ లో కోట్ల రూపాయల ఫండ్ ఏ రకంగా వచ్చింది ప్రభుత్వం తేల్చాలి

జగదీశ్వర్ రెడ్డి హైట్ తక్కువే దీమాక్ కూడ తక్కువ

రాజకీయ పరిజ్ఞానం సైతం జగదీష్ రెడ్డికి తక్కువా

# మాజీ మంత్రి ముకేశ్ గౌడ్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యావాదాలు.జాంబాగ డివిజన్ కంటెస్లడ్ కార్పోరేటర్ సి.కె.మూర్తి




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,తెలంగాణా ప్రభుత్వం దిగవంగత మాజి మంత్రి ప్రజా నాయకుడు ఎమ్. ముకేశ్ గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నిర్ణయించినందులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఈ సందర్భంగా సీ.కె.మూర్తి మాట్లాడుతూ దిగవంగత మాజి మంత్రి ప్రజా నాయకుడు ఎమ్. ముకేశ్ గౌడ్ గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గానికి చేసిన అభివృద్ది కార్యాక్రమాలను ప్రజలు ఇప్పటికి గుర్తు చేసుకుంటున్నారు.గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జాంబాగ్ మున్సిపల్ డివిజన్ మొదటి సారిగా 1986 లో కార్పోరేటర్గా ఎన్నికై జాంబాగ డివిజన్ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకుని మాజి మంత్రి ప్రజా నాయకుడు ఎమ్. ముకేశ్ గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం నిర్ణయాన్ని జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషాన్ని వెల్లిబుచ్చారు.ముకేశ్ గౌడ్ మాజి మంత్రి విగ్రహం జాంబాగ్ డివిజన్ ప్రాంతంలో మొజాంజాయ్ మార్కెట్ వద్ద కాని గౌలీగూడ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్దగాని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.నేడు జూలై1 వ తేదీన దిగవంగత మాజి మంత్రి ప్రజా నాయకుడు ఎమ్. ముకేశ్ గౌడ్ జయంతి సందర్భంగా జాంబాగ్ డివిజన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరుగుతుంది.ఈ కార్యాక్రామానికి జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోనాలని కోరారు.

# శాంతియుత దీక్షలకు ఉద్యమ కళాకారుల మద్దతు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 30-06-2025** సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమార్ స్వామి ఆధ్వర్యంలో వందమంది శాంతియుత దీక్షలు చేస్తున్న ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్న శాంతియుత దీక్ష నందు పాల్గొని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సంఘీభావం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమకారుల కొరకు వెంటనే ఒక కమిటీ వేసి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. అర్హులైన వారికి 250 చదరపు గజాల ఇండ్ల స్థలం, గౌరవ వేతనం 25000 అందజేసి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొద్దు రాములు, కరీంనగర్ జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ ఎల్లయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య, ఉద్యమ కళాకారుల ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య, జిల్లా ఉద్యమ కళాకారుల కార్యవర్గ సభ్యులు అన్నారపు హరీష్, చందుర్తి మండల కళాకారుల ఉపాధ్యక్షులు పుల్కం లచ్చయ్య, ఉద్యమకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# మహనీయులవిగ్రహాలకు. జర్నలిస్టుల వినతి పత్రాలు




**కొల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి::-** జర్నలిస్టుల దీర్ఘ కాలికమైన ఇండ్ల సమస్యలను పాలకులు పట్టించుకోకపోవడంతో మహనీయులైన బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు బి కురుమయ్య, సిపి నాయుడు, కారంగి గోవిందు, రమణా జి రావు, పేరుమల్ల స్వామి, మల్లేష్, పరుశురాం, తరుణ్, జల్లాపూర్ సురేందర్, కేశవులు వినతి పత్రాలను అందజేశారు ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. చిన్న మధ్య తరహా పత్రికల సంఘం నాయకులు చంద్రశేఖర్ గౌడ్ దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవుట శ్రీనివాసులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గంధం అంతయ్య: మద్దతు తెలియజేశారు

ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షుడు రామచందర్, టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి లు మాట్లాడుతూ సొంత నియోజకవర్గంలోనే ఇండ్ల స్థలాల కోసం శాంతియుతంగా దీక్షలు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించేంతవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలియజేశారు. కొల్లాపూర్ లో జర్నలిస్టుల సమస్య ఈరోజుది కాదని మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పై ఆశ చూపడం కొన్నిసార్లు ప్రోసిడింగ్ కాగితాలు ఇవ్వడం పాలకులు మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు పాలకులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తలుచుకుంటే ఒకరోజులో కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయవచ్చన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన జర్నలిస్టులు ఉన్నారు.

# భవాని నగర్ లో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం, సెస్ ఏఈ సిద్ధార్థ. నూతన ట్రాన్స్ఫార్మర్ కు స్థల పరిశీలన చేసిన సెస్ ఏ ఈ, మాజీ కౌన్సిలర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** హై వోల్టేజ్ సమస్యతో వేములవాడ పట్టణంలోని భవాని నగర్ కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి - శ్రీనివాస్ సెస్ ఏఈ సిద్ధార్థ ను కోరారు. ఈ సందర్భంగా సోమవారం వేములవాడ పట్టణంలోని భవాని నగర్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం కాలనీ వాసులతో కలిసి స్థల పరిశీలన చేశారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి కాలనీవాసులకు విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సెస్ ఏ ఈ తెలిపారు. ఇటీవల హై వోల్టేజ్ విద్యుత్ సమస్యతో వేములవాడ పట్టణంలోని అంజలి నగర్, భవాని నగర్ లో పలు గృహాలలో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయిన విషయం విధితమే. ఈ సందర్భంగా కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి - శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

# డి జె ఎఫ్ వేములవాడ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో డి జే ఎఫ్ వేములవాడ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో అధ్యక్షులు కొప్పుల బుచ్చి రాములు, ఉపాధ్యక్షులు సంటి నవీన్, కంటే మల్లయ్య, గౌరవ సలహాదారులుగా వెలిశాల మల్లేశం, ఎర్రం నరసయ్య, చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వెదూరి నరసయ్య, కోశాధికారి వరి లక్ష్మి నారాయణ, కార్యదర్శిగా వేదురి సంజీవ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా చేకూర్చిన, కార్యవర్గ సభ్యులు కూస రవి, కోసం రాజు, చర్ల బాలు, లింగంపల్లి సత్యం, చింతపండు శ్రీనివాస్, అంగూరి సుధాకర్, వరెడ్డి నరేందర్ రెడ్డి, తడక కృష్ణ హరి, కుమ్మరి రమేష్, చిలుక బాబు, సుధా మల్లరత్నం, చిలక దాస్, బొప్పరాజు, బండి చంద్రమౌళి లని ఎన్నుకోవడం జరిగింది. జర్నలిస్టుల ఐక్యత కోసం, జర్నలిస్టుల హక్కుల కోసం, జర్నలిస్టుల సంక్షేమానికి డి జె ఎఫ్ పనిచేస్తుందని అధ్యక్షులు కొప్పుల బుచ్చిరాములు తెలిపారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన టిడిపి నాయకుడు శివప్రసాద్ రెడ్డి...

కొలిమిగుండ్ల, జూన్ 30, కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఉన్న టిడిపి నాయకుడు బాలిరెడ్డి తనయుడు శివప్రసాద్ రెడ్డి తన స్వగృహంలో సోమవారం నాడు యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. తొలివిడతగా మండలంలోని రాఘవ రాజు పల్లె గ్రామానికి చెందిన యువ క్రీడాకారులకు 15 క్రికెట్ కిట్లను పంపిణీ చేసినట్లు టిడిపి నాయకుడు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషిగారి చంద్రశేఖర ప్రసాద్ ఇంకా తదితరులు పాల్గొన్నారు..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com